


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 28-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 171 పేజీలు : 8 వెల : 1 రూపాయి



బాబుకు ఓటేస్తే..

## బాదుడే.. బాదుడు..

- అంతా ప్రైవేట్ మయం..
- జన్మభూమి కమిటీలదే రాజ్యం..
- బాబును వ్యతిరేకించితే ఎవ్వరినీ బతుకనివ్వరు
- నవరత్నాలతో మీ జీవితాల్లో వెలుగులు నింపుతా
- పాయకరావుపేట బహిరంగ సభలో వైఎస్ జగన్

పాయకరావుపేట : చంద్రబాబుకు పొరపాటున ఓటేస్తే ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా ఉండదు. ఆర్టీసీ, కరెంట్ కూడా ఏమి మిగల్చడు.. అన్నీ ప్రైవేట్ పరం చేస్తారు.. చార్జీలు పెంచేస్తారు. ఇసుక, మట్టి, గుట్టలు, కొండలు, పొలాలు, నదులు సహా ఇక ఏమీ మిగలవు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను హెచ్చరించారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చే హామీలు, ప్రకటనలు నమ్మితే నరమాంసం తినే రాక్షసిని నమ్మినట్టేనన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం విశాఖ జిల్లా పాయకరావుపేటలో జరిగిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. చంద్రబాబు గత చరిత్రను మరిచిపోవద్దని.. ఆయన అబద్ధపు వాగ్దానాలకు మరోసారి మోసపోవద్దని కోరారు.

అధికారంలోకి రాగానే నవరత్నాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు. పాయకరావు పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొల్ల బాబూరావు , అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డాక్టర్ కాండ్రేగుల సత్యవతిలను ఆదరించి, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సభలో ఆయన ఏమన్నారంటే..

**చక్కెర ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి..**

పాదయాత్రలో ఈ ప్రాంత రైతన్నలు చెప్పిన సమస్యలను మర్చిపోలేదు. సహకార సంఘంలోని చక్కెర ఫ్యాక్టరీలు రూ.32 కోట్ల నష్టాలతో.. 9 నెలల జీతాలు అందకుండా నడుస్తున్నాయి. ఈ సీజన్‌లో రైతులకు ఒక్క రూపాయి చెల్లించలేదు. సహకార ఫ్యాక్టరీలు మూతపడుతున్నా చంద్రబాబుకు కనిపించడం లేదు. దివంగత మహానేత వైఎస్సార్ హయాంలో తరువాయి 2లో..

విజయవంతంగా

## మిషన్ శక్తి ఆపరేషన్

- అంతరిక్షంలో అద్భుత విజయం
- మార్చి 27 చారిత్రాత్మకమైన రోజు
- దేశ ప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం



దిల్లీ: అంతరిక్షంలో భారత్ అద్భుతమైన విజయం సాధించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. దేశ శాస్త్ర, సాంకేతిక వృద్ధిపై ప్రధాని మోదీ నేడు దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అత్యంత తరువాయి 2లో..

## యువతకు ఉద్యోగావకాశాలిస్తా

- ఎన్ని కుట్రలు పన్నినా నన్నేమీ చేయలేరు
- జగన్.. లోటస్‌పాండ్‌లోనే ఉండండి
- కేసీఆర్‌కు ఊడిగం చేయండి
- ఓటర్లపై చంద్రకాంతులు
- ఎమ్మిగనూరులో సీఎం రోడ్ షో

ఎమ్మిగనూరు (కర్నూలు) : అధికారులపై ఎన్నికల సంఘానికి అవినీతి పార్టీ ఫిర్యాదు చేస్తే విచారణ కూడా లేకుండా వారిని బదిలీ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆక్షేపించారు. చివరికి ఎన్నికల పరిధిలో లేని అధికారులను సైతం బదిలీ చేశారని అన్నారు. ఇది అత్యంత దుర్మార్గమని అభివర్ణించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. వివేకానంద రెడ్డిని సొంత ఇంట్లోనే దారుణంగా చంపిన విషయం తెలిసిందే. ఆ కేసును విచారణ జరుపుతున్న కడప ఎస్పీని సైతం బదిలీ చేశారు. మన ఇంట్లో ఇలాంటి ఘటన జరిగితే న్యాయం జరగాలని అందరం కోరుకుంటాం. చివరికి వివేకానందరెడ్డి భార్యను, కూతుర్ని కూడా బెదిరించి జగన్ తన అదుపులో పెట్టుకుంటున్నారు. జగన్‌కు మన పోలీసులపై నమ్మకం లేదు. తెలంగాణ పోలీసులపైనే తరువాయి 2లో..



## ఇంటెలిజెన్స్ డీజీ బదిలీ నిలిపివేత



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ ముగ్గురు ఐపీఎస్ అధికారుల బదిలీ చేయాలన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా గత రాత్రి నుంచి ఇప్పటివరకు మూడు జీవోలను విడుదల చేసింది. మంగళవారం రాత్రి సీఈసీ ఆదేశాలకనుగుణంగా ఏబీ వెంకటేశ్వరరావుతో పాటు కడప జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, శ్రీకాకుళం ఎస్పీ వెంకటరత్నంను బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రభుత్వం తాజాగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో తరువాయి 2లో..

## ఐటీ గ్రిడ్స్ కేసులో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం సృష్టించిన ఐటీ గ్రిడ్స్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం, ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి సహా ఆధార్ సంస్థ కేంద్ర సీఈవో, ఆధార్ ఏపీ రిజిస్ట్రార్‌కు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఐటీ గ్రిడ్స్ సీఈవో అశోక్ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వాళ్ల పరిధి కానప్పటికీ తెలంగాణ పోలీసులు తనకు నోటీసులు ఇచ్చారని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఈ కేసులో పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తి మాత్రం.. ఇదేమీ రాజకీయంగా జరిగింది కాదని, కీలకమైన ఎన్నికల డేటా, ఆధార్ డేటా చోరీకి గురైంది తరువాయి 2లో..

జగన్‌కు ఓటు వేస్తే

## రాష్ట్రాన్ని తాకట్టుపెట్టినట్టే

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

దేవరాపల్లిలో ఎన్నికల ప్రచార సభ




దేవరాపల్లి : రానున్న ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే మోడీ ,కెసిఆర్‌లకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం ఖాయమని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు .మండల కేంద్రం దేవరాపల్లిలో బుధవారం అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ ,మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి గవిరెడ్డి రామానాయుడు తరపున అయన ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు .ఈ సభకు వచ్చిన అతిధిలకు జడ్పీటిసీ గాలి వరలక్ష్మి స్వాగతం పలకగా గవిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సార్సీపీ ఒక డ్రామా కంపెనీగా మారిందన్నారు .వచ్చే 13 రోజుల్లో వైకాపా ఫ్యాన్ కాలి బూడిదవుతుందన్నారు . తరువాయి 2లో..

## దేశరక్షణ అంశాలకు ఎన్నికల కోడ్ వర్తించదు

ఈసీ వర్గాల వెల్లడి

దిల్లీ: దేశ రక్షణకు సంబంధించిన ప్రకటనలపై ఎలాంటి ఎన్నికల కోడ్ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం వర్గాలు బుధవారం వెల్లడించాయి. మిషన్ శక్తి ఆపరేషన్ గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో మోదీ ఈ ప్రకటన చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా తరువాయి 2లో..






# ఎమ్మెల్సీగా ఎన్నికైన పాకలపాటి రఘువర్మ విజయోత్సవ కార్యక్రమం



అనంతగిరి : మండల కేంద్రంలోని బాలిక పాఠశాల 2 రెండు లో పాకలపాటి రఘువర్మ గెలుపు పురస్కరించుకుని గెలుపునకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతూ ఏపిటిఎఫ్ అధ్యక్షులు అనంతగిరి, డి , సన్యాసిరావు జిల్లా అధ్యక్షులు, శెట్టి, రాంబాబు, కేక్ కటింగ్ చేసి ఈ కార్యక్రమమునకు మండలంలో గల ఉపాధ్యాయులందరూ సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో మంజునాథ్, పై, మల్లేశ్వరరావు, రఘు, నగేష్, కృష్ణ, భాస్కర్ రావు, పాల్గొన్నారు పైరవీలు లేని నాయకత్వం గెలిచిందని ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేశారు.

# వాసుపల్లికి అండగా ఉంటాం

## దక్షిణంలోని ముస్లింలు భరోసా



విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు అండగా ఉంటామని..దక్షిణంలోని ముస్లింలు భరోసా ఇచ్చారు. విశాఖదక్షిణం, 23వ వార్డులో ఈ రోజు ముస్లింలుసమావేశం అయ్యారు. ముస్లింలకోసం ఎంతగానో శ్రమించిన వాసుపల్లికి ఆశీస్సులు అందించారు. ముస్లిం ప్రజాదర్బార్ నిర్వహించి ఐదేళ్లు తమమధ్యలోనే ఉంటూ తమసమస్యలు పరిష్కరించారని ఎమ్మెల్యేను అభినందించారు. మరోమారు ఓట్లు వేసి గెలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..టీడీపీతోనే ముస్లింల అభి వృద్ధి జరుగుతోందన్నారు. ముస్లిం సంక్షేమం కోసం..సిఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నిరుపేద ముస్లిం వివాహాలకు.. దుల్హన్ పథకం ద్వారా రూ.50వేలు అందిస్తున్నారన్నారు. ఇమామ్లకు, ఖాజీలకు గౌరవవేతనం అందజేస్తున్నారన్నారు. దీనిని మరింత పెంచనున్నట్టు వెల్లడించారు. మజీదులు, దర్గాలను ఆధునీకరించామన్నారు. పాతపోస్టాఫీసు వద్దనున్న షాధకా నాను రూ.50లక్షలతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.

నిరుపేద ముస్లింలకు రుణా లు అందిస్తున్నామన్నారు. టైలరింగ్, కంప్యూటర్ వంటి జీవనోపాధి కోర్సుల్లో శిక్షణ చ్చి, ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నామన్నారు. జగన్ బీజేపీతో దోస్ట్ కట్టి రాష్ట్రా నికి ద్రోహం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ముస్లింలే జగనకు బుద్ధి చెప్పాలని పిలు పునిచ్చారు. ముస్లిం పెద్దలు, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.



**17వవార్డులో నూతనంగా ప్రారంభించబడిన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్నరెడ్డి ఆధ్వర్యంలో పెదజాలారిపేట గ్రామ కుల పెద్ద తెడ్డు పరసన్న మరియు శ్రీను నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరాం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.**

# సేవాభావంతోనే నర్సింగ్ వృత్తిలో రాణింపు

## గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గంగాధరరావు



సాగర్‌నగర్ : సహనం, సేవాభావంతో నర్సింగ్ వృత్తిని చేపట్టాలని అప్పడే వృత్తిలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో వివిధ రాష్ట్రాలు నుంచి వచ్చి బి.ఎస్సీ.నర్సింగ్ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు బుధవారం నిర్వహించిన నర్సింగ్ వృత్తి ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు. నర్సింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం గీతం లక్ష్యం అని ఆయన తెలిపారు. గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగం విస్తరిస్తున్న కొద్ది నర్సింగ్ వృత్తికి డిమాండ్ పెరుగుతోందని, ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు లబిస్తున్నాయని అన్నారు. అబివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్ వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రధాన వైద్య అధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ రోగుల పట్ల సహనం ప్రేమతో వ్యవహరించేవారు నర్సింగ్ వృత్తిలో విజయం సాధిస్తారని తెలిపారు. రోగికి స్వస్తత చేకూరడంలో నర్సింగ్ సేవలూ ముఖ్యమైనవి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మీ మాట్లాడుతూ ఆంధ్ర, కేరళ, తమిళనాడు, ఒడిస్సా, మణిపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే కాక నేపాల్ వంటి దేశాలనుంచి వచ్చిన విద్యార్థినిలు తమ వద్ద నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, గీతం సంయుక్త కార్యదర్శి ఎమ్. భరధ్వాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 మంది నర్సింగ్ విద్యార్థినిలు వృత్తిని అంకిత భావంతో చేపడతామని ప్రతిజ్ఞ చేశారు.

# సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల కాశీపట్నం వారపుసంతలో జనసేన వామపక్షాలు బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కిలో సురేంద్ర సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని జనసేన సిపిఎం నాయకులు కార్యకర్తలు సంతలో ప్రచారం నిర్వహించారు. మన్యం అభివృద్ధి కోసం పోరాటాలు చేస్తున్న సీపీఎం అభ్యర్థి కిలో సురేంద్రని సుత్తి కొడవలి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా సీపీఎం అభ్యర్థి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ అభివృద్ధి కోసం నిరంతరం వామపక్షాలు పోరాటాలు చేస్తున్నాయని ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కార్యకర్తలు పాత్ర ఉందని అలాగే ఎర్రదండు తరుపున అసెంబ్లీలో గలం విప్పాలంటే మీరందరూ సహకరించి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగరాజు ,జిల్లా కార్యవర్గ సభ్యులు తాజా మాజీ సర్పంచ్, కొండలరావు, కిలో మొసియా ,జిల్లా నాయకులు జిల్లా నాయకులులోకనాథం జనసేన నాయకులు సిహెచ్ మురళి పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు జగన్‌కు పట్టం కట్టబెడతారు

తాళ్లరేవు : ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్న వైఎస్ఆర్ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి (జగన్) కి పట్టం కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని తాళ్లరేవు వైఎస్ఆర్ పార్టీ వాణిజ్య విభాగం కన్వీనర్ నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్నికలలో ఇంటింటి ప్రచారంలో ప్రజలు అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ బ్రహ్మరథం పడుతూ, జగన్ సీఎం అవుతారంటూ భరోసా ఇస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, అక్రమాలలో ముందువున్న టీడీపీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. టీడీపీకి అతి తక్కువ స్థానాలు వస్తాయని విమర్శించారు.

# రానున్న రాజ్యం-జగనన్న రాజ్యం

## పెందుర్తి వైసీపీ అభ్యర్థి అధీప్‌రాజ్



పరవాడ : రానున్న రాజ్యం జగన్ అన్న రాజ్యమని, టిడిపి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిరాష్ట్రపజలు ఈసారివైసిపికి విజయాన్ని అందించడము తథ్యమనీ పెందుర్తి నియోజకవర్గఇనచార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు.బుధవారము పరవాడ మండలములో ఎన్నికల ప్రచారమును ప్రారంబించారు.దీంట్లో బాగంగా ముత్యాలమ్మపాలెం, నాయుడు పాలెం, చీపురుపల్లి పంచాయితీ తథితగ్రామంలో ఇంటింటికివెళ్ళిప్రచారమూచేసారు.వైసిపి ప్రవేపెట్టి నవరత్నాలుతో రాష్టము అభివృద్ది చెందితుందనీఅన్నారు. రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావుమాట్లడుతూ వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ ఒకతాటిపై నడిచి పెందుర్తినియోజకవర్గవైసిపి అభ్యర్ది అన్నెంరెడ్డి అదీప్ రాజ్ ను అత్యదిక మెజార్టితో గెలిపించుకోని జగన్ అన్నకు బహుమతిగా అందజేయాలనీ అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాప్రదానకార్యదర్శి చుక్క రాముసాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, కూంద్రపు సీతారామయ్య, బురదరాజు, బొంది అచ్చిబాబు,గెడ్డంఉమ మరియుఅదిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**గ్రేటర్ విశాఖ, 13వవార్డు శాంతిపురం, సీతంపేట ఏరియాలో ఉత్తర నియోజకవర్గ జనసేన అభ్యర్థిని పసుపులేటి ఉషాకిరణ్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు భారతి, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**

# వచ్చే నెల 3న ఇగ్నో స్నాతకోత్సవం

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 32వ స్నాతకోత్సవం ఏప్రిల్ 3న జరుగుతుందని ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ ఎస్.రాజారావు అన్నారు. ఈ స్నాతకోత్సవంలో డిసెంబర్ 2017, జూన్ 2018 పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. విశాఖలోని ఇగ్నో స్నాతకోత్సవం స్థానిక డాక్టర్ ఎస్.బుల్లయ్య కళాశాలలోని బ్లాక్-8 సెమినార్ హాల్‌లో జరుగుతుందన్నారు.



**విశాఖ నగర అర్బన్ అధ్యక్షులుగా ఎస్ఏ రెహమాన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విశాఖ బీసీ నాయకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నరవ పైడిరాజు, రమణ దేవగుప్తా, రమేష్, అనసూయ, మధు, మోహన్ శుభాకాంక్షలు తెలిపారు.**

మొదటి పేజీ తరువాయి

# విజయవంతంగా మిషన్ శక్తి ఆపరేషన్

కఠినమైన మిషన్ శక్తి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసి, అంతరిక్ష శక్తిసామర్థ్యాల్లో భారత్ అగ్రదేశాల సరసన చేరిందని కొనియాడారు.

మార్చి 27 మనకు చరిత్రాత్మక రోజు. మనమంతా గర్వించదగ్గ క్షణం ఇది. భూమి మీద, నీటిపై, గాలిలోనే కాదు.. ఇప్పుడు అంతరిక్షంలోనూ మనల్ని మనం కాపాడుకోగలం. అంతరిక్షంలో భారత్ ఘన విజయం సాధించింది. మిషన్ శక్తి ఆపరేషన్ పూర్తయ్యింది. మిషన్ శక్తి అనేది అత్యంత కఠినమైన ఆపరేషన్. దీని ద్వారా అంతరిక్షంలో శాటిలైట్‌ను పడగొట్టాం. ఏ శాట్(యాంటీ శాంటిలైట్) క్షిపణిని భారత్ విజయవంతగా ప్రయోగించింది. ఇది తక్కువ ఎత్తులోని కక్ష్యలో తిరుగుతున్న ఒక శాటిలైట్‌ను కేవలం 3 నిమిషాల్లోనే కూల్చేసింది. అంతరిక్షంలో శాటిలైట్‌ను పడగొట్టడం అనేది అత్యంత అరుదైన విజయం. ఈ విజయంతో భారత్ అంతరిక్ష పరిశోధనా, ప్రయోగాల్లో అతిపెద్ద నాలుగో దేశంగా అవతరించింది. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన నిలిచింది. ఈ రోజు వ్యవసాయం, విపత్తు నిర్వహణ, కమ్యూనికేషన్, వాతావరణం, నావిగేషన్ ఎన్నో రంగాల్లో మనకు సరిపడా శాటిలైట్లు ఉన్నాయి. దేశ భద్రత, ఆర్థిక వృద్ధి, సాంకేతిక ఆధునికీకరణ కోసం మిషన్ శక్తి కీలక ముందడుగు లాంటిది అని మోదీ తెలిపారు.

# ఇంటెలిజెన్స్ డీజీ బదిలీ నిలిపివేత

మరో జీవోను విడుదల చేసింది. ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఈసీ నిబంధనల పరిధిలోకి రాదని నిబంధనలు స్పష్టంచేస్తున్నందున రాష్ట్రంలోని కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు అన్ని స్థాయిల్లో ఉన్న పోలీసు సిబ్బందిని ఈసీ పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో ఇంటెలిజెన్స్ వ్యవస్థకు మాత్రం మినహాయింపునిచ్చింది. ఈ జీవో వెలువరించిన కాసేపటికే మరో ఉత్తర్వును రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. మంగళవారం రాత్రి ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. కేవలం ఇద్దరు ఐపీఎస్‌లను మాత్రమే బదిలీచేస్తూ చేస్తున్నట్టు పేర్కొంది. ఇంటెలిజెన్స్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావును రిలీవ్ చేయలేదు. ఆయన బదిలీని నిలిపివేస్తున్నట్టు తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.

# బాబుకు ఓటేస్తే బాదుడే.. బాదుడు..

టన్నుకు రూ.4 వేల బోనస్ వచ్చేది. ఇవ్వాళ రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదు. వరాహ, తాండవ నదుల్లో ఇసుక ఏ మాత్రం లేకుండా దోచేస్తున్నారు. ఇసుక ఫ్రీ అంటూ చెవుల్లో పువ్వులు పెడ్తున్నారు. లారీ ఇసుకు రూ. 40 వేలు ఉంది. నీరు చెట్టు కింద గ్రామాలను గ్రామాలను దోచెస్తున్న పరిస్థితి. ఎలాంటి ప్రమాణాలు లేకుండా చెరువులను తాటిచెట్టంతా తవ్వేసారు. పాయకరావుపేటలో డిగ్రీ కాలేజీ లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతోంది. తాగు నీటి కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లేదు.

పొరపాటున అధికారంలోకి వస్తే..

చంద్రబాబు ఐదేళ్ల పాలనపై ప్రజలు ఆలోచించాలి. చంద్రబాబు చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలు గుర్తు తెచ్చుకోవాలి. రాష్ట్రంలో 6 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసేశారు. చంద్రబాబుకు పొరపాటున ఓటేస్తే ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా ఉండదు. నారాయణ స్కూల్‌లో ఎల్‌కేజీ చదవాలన్నా రూ.25 వేలు ఉంది. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈ ఫీజు రూ. లక్ష చేస్తారు. ఆర్టీసీ, కరెంట్ కూడా మిగల్చడు.. అన్నీ ప్రయివేట్ పరం చేస్తాడు. కరెంట్, ఆర్టీసీ, పెట్రోల్ సహా అన్నీ చార్జీలు పెంచేస్తాడు. 2014లో చంద్రబాబు అధికారంలోకి రాగానే.. రేషన్ కార్డులు, పెన్షన్‌లు కుదించేశాడు. ఇప్పుడిస్తున్న పెన్షన్లను కూడా మళ్లీ అధికారంలోకి రాగానే తగ్గించేస్తాడు. భూములు లాగేస్తాడు. ఇప్పటికే వెబ్ ల్యాండ్ పేరుతో తన అత్తగారి సొత్తంటూ పేదల భూమలు లాగేస్తున్నాడు. పొరపాటున బాబు అధికారంలోకి వస్తే.. ఇసుక, మట్టి, గుట్టలు, కొండలు, పొలాలు, నదులు, సహా ఇక ఏమీ మిగలవు.

జన్మభూమి కమిటీలదే రాజ్యం..

పొరపాటున చంద్రబాబుకు ఒటేస్తే.. మీరు ఏ సినిమా, టీవీ చానెల్ చూడాలన్నా.. ఏ పేపర్ చదవాలన్నా జన్మభూమి కమిటీలే నిర్ణయిస్తాయి. ఆఖరికి ఏ ఆసుపత్రికి వెళ్లాలో ఎంత డబ్బులు ఇవ్వాలో కూడా వారే చెబుతారు. ఎన్నికలకు మూడు నెలల ముందు చేసిన వాగ్ధానాలు.. పెట్టిన పథకాలను అధికారంలోకి రాగానే ఎత్తేస్తాడు. చంద్రబాబు గత చరిత్రను మరిచిపోవద్దని కోరుతున్నా. 1994 ఎన్నికల ముందు మద్యపాన నిషేదం.. కిలో రెండు రూపాయల బియ్యమని చెప్పి.. ఎన్నికల్లో గెలిచారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 1995లో మద్యపాన నిషేధం ఎత్తేశారు. కిలో రెండు రూపాయల బియ్యాన్ని ఐదు రూపాయలు చేశారు. ఎన్నికలు వచ్చే సరికి చంద్రబాబు చేయని మోసం ఉండదు. కుట్రలతో ఈ ఎన్నికలు గెలవాలని చంద్రబాబు చూస్తున్నారు. పిల్లలను బడులకు పంపిస్తే ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, డ్వాక్రా మహిళలకు ఎన్నికల నాటికి ఎంత రుణమున్నా.. ఎన్నికల నాటికి నాలుగు దఫాల్లో నేరుగా ఇస్తామని తెలపండి. లక్షాధికారులను చేస్తామని ప్రతి అక్కా చెల్లెమ్మలకు చెప్పండి. 45 ఏళ్లు దాటిన ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనార్టీలకు రూ. 75 వేలు ఇస్తామని చెప్పండి. అవ్వా,తాతలకు మూడు వేల ఫించన్ మీ మనవడు ఇస్తాడని, రాజన్న రాజ్యాన్ని జగన్ పాలనలో చూస్తామని చెప్పండి. అని వైఎస్ జగన్ కోరారు.

# యువతకు ఉద్యోగావకాశాలిస్తా

ఉంది. అలాంటప్పుడు లోటస్‌పాండ్‌లోనే ఉండాలి. అక్కడే ఉండి కేసీఆర్‌కు ఊడిగం చేయాలి అని చంద్రబాబు అన్నారు. భాజపా, వైకాపా, తెరాస ముగ్గురూ కలిసి కుట్రలు పన్నుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నన్నేమీ చేయలేరు. ఈ ఐదేళ్లలో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఓర్వకల్లుకు పారిశ్రామిక టౌన్‌షిప్, విమానాశ్రయం తీసుకొచ్చాను. ఇప్పుడు మనం పెట్టిన పరిశ్రమలతో 10 లక్షల ఉద్యోగాలు వస్తాయి. మరో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా అవగాహన ఒప్పందాలు చేశాం. ఏపీలో యువకులందరికీ ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

చిత్తుచిత్తుగా ఓడించండి..

జగన్‌పై 31 కేసులు ఉన్నాయి. మొన్ననే ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. నాపైన ఒకటే కేసు ఉంది. అదీ ఉత్తర తెలంగాణ కోసం పోరాటం చేసినందుకు బాబ్లీ ప్రాజెక్టు వ్యవహారంలో పెట్టారు. ఒక పెళ్లి సంబంధం కలుపుకునేటప్పుడే ఒకటికి పది సార్లు ఆలోచించి ముందుకెళ్తాం. అలాంటిది ఇన్ని కేసులు ఉన్న వ్యక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎందుకు ఎన్నుకోవాలి. ఆయన్ను శాశ్వతంగా లోటస్‌పాండ్‌కు పరిమితం చేయాలి. జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించండి అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఐటీ గ్రిడ్స్ కేసులో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు

గనక సంబంధిత కార్యాలయం హైదరాబాద్‌లో ఉన్నందున తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అయితే, ఈ వ్యవహారంపై మరోసారి హైకోర్టులో కీలక వాదనలు జరిగాయి. ఈ కేసులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లోత్రా అశోక్ తరపున వాదనలు విన్పించారు.

అసలు ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన డేటా పోయిందా.. లేదా? ఆధార్‌కు సంబంధించిన డేటా దుర్వినియోగం అయిందా.. లేదా? అనేది ఆ సంస్థలు చెబితేనే తెలుస్తుంది తప్ప వేరే వారు ఎలా చెబుతారని ఆయన ప్రధానంగా వాదనలు విన్పించారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వానికి, ఎన్నికల ప్రధాన అధికారి, ఆధార్ సంస్థ సీఈవో, ఆధార్ నమోదు సంబంధించి ఏపీ వ్యవహారాలు చూసే రిజిస్ట్రార్‌కు హైకోర్టు నోటీసులు జారీచేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ తదుపరి విచారణను ఏప్రిల్ 22కు వాయిదా వేసింది.

# దేశరక్షణ అంశాలకు ఎన్నికల కోడ్ వర్తించదు

మారింది. మోదీ ప్రసంగం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిందా అంటూ పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసీ స్పష్టతనిచ్చింది. బుధవారం భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. ఈ కమిటీ తీసుకునే నిర్ణయాలపై ఎన్నికల కోడ్ వర్తించదు. దేశ భద్రతకు సంబంధించిన అంశాల ప్రకటనలకు ఎలాంటి ముందస్తు అనుమతి అవసరం లేదు అని సదరు వర్గాలు తెలిపాయి. దేశ శాస్త్ర, సాంకేతిక అంశాలపై భారత్ జాతినుద్దేశించి ప్రసంగించారు. అంతరిక్షంలో భారత్ అద్భుతమైన విజయం సాధించిందని, అత్యంత కఠినమైన మిషన్ శక్తి ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేసిందని మోదీ తెలిపారు. ఈ ప్రయోగంతో భారత్ అగ్ర దేశాల సరసన చేరిందన్నారు.

# జగన్‌కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని తాకట్టుపెట్టినట్టే

ఇప్పటికే బందర్ పోర్ట్ జగన్ ,కె సి అర్ మధ్య ఒప్పందం కుదిరిందన్నారు .మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు హయాంలో ఆర్థిక వనరులు బాగా పెరిగాయన్నారు .దానిద్వారా రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రవేశ పెట్టామన్నారు .రాష్టంలో టిడిపి శ్రేణుల ఉత్సాహం ,ఉత్తేజం ,ప్రోత్సాహం చూస్తుంటే పసుపు సునామి వచ్చినట్లు ఉందన్నారు .రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పుడు కష్టాలు ,నష్టాలు ఎదుర్కొని ఆర్థిక వనరులను పెంచి ,అభివృద్ధిలో ముందుకు నడిపించిన ఘనత చంద్ర బాబుదేనన్నారు .అంతకు ముందు ఎన్టీఆర్ చిత్రపటానికీ పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి అనందకుమార్ ,మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి రామానాయుడు సైకిల్ గుర్తుకు ఓటు వేసీ గెలిపించాలని కొరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి సత్యనారాయణ ,పూడి మంగపతి ,పైలా ప్రసాదరావు ,ముర్రు జయ చెంద్రి నాయుడు ,గాలి రవికుమర్ , బండారు రామారావు ,వై .కరుణాకరవు ,దేవరాపల్లి ,కె .కోటపాడు ,చీడికాడ ,మాడుగుల మండలాల నుంచి వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 11 వార్డులో వై కా పా అభ్యర్థి కె కె రాజు ప్రచారం




విశాఖపట్నం : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో 11 వ వార్డు లో గల విద్యుత్ నగర్, గ్రీన్ పార్క్ వుడా కోలని, బాలయ్య శాస్త్రి లేవుట్ లో ప్రాంతాల్లో ప్రచారం చేస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కె కె రాజు ప్రతి ఇంటికి, అపార్ట్ మెంట్స్ ల్లో కి వెళ్లి నివాసితు, కాపలా దారులతో మాట్లాడి మీకు మరియు మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కు ఉపయోగపడే నవరత్నాలు పథకాలు మన జగనన్న తీసుకొస్తున్నారని కావున ఒక్కసారి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసే అవకాశం కల్పించాలశీటే ప్రతి ఒక్కరూఫ్యాన్ గుర్తు పై ఓటు వెయిస్తూ మీ ప్రక్కన ఉన్న వారికి చెప్పి ఓటు వేయించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో కె కె రాజు , తో పాటు చొక్కాకుల వెంకట రావు, సినీ నటి రమ్యశ్రీ, పార్లమెంట్ పరిశీలకులు కె సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్, 11 వార్డు అధ్యక్షుడు ఎల్లాజి రావు, నియోజకవర్గ లో గల వార్డుల అధ్యక్షులు, రాష్ట్ర, సిటీ కమిటీ నాయకులు తో పాటు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గణేష్‌ను గెలిపించాలని సినీ హీరో సాయిరాం శంకర్ ప్రచారం



నర్సీపట్నం: నర్సీపట్నం వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఉదయం నర్సీపట్నం ఎన్టీఆర్ మినీస్టేడియం వద్ద గణేష్ సోదరుడు, సినీ హీరో సాయిరాం శంకర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేడియంలోని వాకర్స్‌ను కలిసి గణేష్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



భీమునిపట్నం : ఏప్రిల్ 3 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు నిర్వహించనున్న భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవాలకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం సాయంత్రం అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో ఆలయపూజారుల సమక్షంలో జరిగింది.ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపించడానికి భక్తులు సహకరించాలని కోరారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని ఉత్సవ కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమములో అధ్యక్షులు కదిరి జగన్నాథం, ప్రధానకార్యదర్శి పెంటపల్లి యోగేశ్వరరావు, కోశాధికారి పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకోతు నర్సింగరావు, కో ఆర్డినేటర్ పాసి మధు మరియు ఆలయ పూజారి చౌదరి సత్యారావు కుమారులు, గంటా నూకరాజు, కాసారపు నాగరాజు,వాసుపల్లి కొండ, మైలపల్లి లక్ష్మణరావు,ముత్యాలరావు, సంజీవకుమార్, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## 96 మద్యం బాటిళ్లు స్వాధీనం

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం పంచాయతీ శివారు చిలకవానిపాలెంలో పోలీసులు 96 మద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కలిసి గ్రామంలోని బెల్టు షాపుపై దాడి చేశామని కొత్తకోట ఎస్సై డి.శేఖరం తెలిపారు.

# అపరిష్కృత సమస్యలు పరిష్కరిస్తా

## వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ



గాజువాక: స్టీల్ ప్లాంట్‌లో ఎప్పటి నుంచో అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని విశాఖపట్నం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ అన్నారు. గాజువాక పెదగంట్యాడ జంక్షన్‌లో జరిగిన స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ మీటింగ్‌లో ఎంవివి మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ సొంత గనుల విషయంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రోజు వారి వేతనంపై పనిచేసే కార్మికులకు పి.ఎఫ్ ,ఈఎస్ఐవంటి సదుపాయాలు కల్పిస్తామన్నారు. స్థానికంగా ఉంటున్న తనను ఎంపి అభ్యర్థిగా గెలిపిస్తే కార్మిక పక్షపాతిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెం ట్ అదనపు ఎన్నికల పరిశీలకులు తైనాల విజయ కుమార్, గాజువాక అసెంబ్లీ అభ్యర్థి తిప్పల నాగి రెడ్డి , పార్టీ అధికార ప్రతినిధి కొయ్యప్రసాద్ రెడ్డి ,స్థానిక కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విశాఖ వికాసానికి కృషిచేస్తాను

## నిజాయితీని గెలిపించండి .. దగ్గుబాటి పురంధేశ్వరి



విశాఖపట్నం: నిజాయితీతో నిస్వార్థ సేవలు అందిస్తున్న భారతీయ జనతా పార్టీని గెలిపించాలని విశాఖ పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. బుధవారం ఉదయం అమె తన ప్రచారాన్ని ఫిష్షింగ్ హార్బర్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్యకార మహిళలతో ఆమె మాట్లాడారు. పురందేశ్వరిని మత్స్యకార మహిళలు ఆప్యాయంగా స్వాగతించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని మాటిచ్చారు. అనంతరం మత్స్యకారుల కుటుంబాలను కలసి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి బిజెపిని, పార్టీ తరపున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. విశాఖలో గతంలో తాను ఎంపీగా సేవలు అందించానని, తనకు నగరంపై విస్తృత అవగాహన ఉందన్నారు. విశాఖ వికాసానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానికి బిజెపి నాయకులు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా రఘువర్మ ఎన్నికపై హర్షం

నాతవరం: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాకలపాటి రఘువర్మ గెలుపుపై నాతవరం ఏపిటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ నాయకులు పైల అప్పన్నబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయు సమస్యలు పరిష్కారానికి రఘువర్మ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జగన్నాథరావు, జిల్లా కార్యదర్శి కూండ్రపు సత్యనారాయణ, ఎస్‌వి.సత్యనారాయణ, పి.అప్పలరాజు పాల్గొన్నారు.

***యలమంచిలి రూరల్..***

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పాకలపాటి రఘువర్మ విజయం సాధించడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భగా ఏపిటిఎఫ్, ఎస్‌టియూ, యూటిఎఫ్ మండలశాఖ ఉపాధ్యాయ సంఘాల నాయకులు యలమంచిలి ఎల్ఐసి భవనం వద్ద మంగళవారం రాత్రి సంబరాలు చేశారు. వర్మ గెలుపునకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌వి.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బి.లక్ష్మణరావు, బి.సత్యనారాయణ, మల్లిపాటి సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మార్పు కోసం జనసేనకు అవకాశం ఇవ్వండి



కొయ్యూరు: రాజకీయాల్లో మార్పు కోసం జనసేనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గ అభ్యర్థి పసుపులేటి బాలరాజు అన్నారు. బుధవారం కొయ్యూరు మండలం నడింపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏజెన్సీని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ నాకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్లాజు గ్లాస్‌కు ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రత్నం, వెలగలపాలెం మాజీ సర్పంచ్ కొండమ్మ, మాజీ ఎంపిటిపి రామారావు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ నగర టీడీపీ అధ్యక్షుడిగా రెహమాన్ ప్రమాణ స్వీకారం



డాబాగార్డెన్స్: తెలుగుదేశం పార్టీ విశాఖనగర అధ్యక్షుడుగా డాక్టర్. ఎస్. ఏ. రెహమాన్ పదవీ బాధ్యతలు స్వీకరించి బుధవారం విశాఖ నగర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పనిచేసేవారికి తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. కుటుంబ నేపథ్యం లో ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో చిన్న పార్టీ తగాదాలు ఉండడం సహజం అని, అలాగని శత్రువులు ఎవరైనా తమ కుటుంబం లాంటి టిడిపి పైకి వస్తే మాత్రం అందరూ ఒకటి అవుదామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్. ఎస్. ఏ. రహమాన్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడుకు గంటా శ్రీనివాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి ఈ సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించ డానికి క ృషి చేయాలన్నారు. సీనియర్ కార్యకర్తలకు ,నాయకులకు తగిన గౌరవం లభించే విధంగా తాను పని చేస్తానని రెహ్మాన్ తెలిపారు. తనను దివంగత ఎన్టీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని కల్పించారని గుర్తు చేశారు. బిజెపి, వైఎస్ఆర్సిపి ఒకటేనని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ వైపే మొగ్గు చూపాలి అని కోరారు. అన్ని వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, ప్రజల ఆశీస్సులు అందుకుంటూ ఉందన్నారు.

టీడీపీ నాయకురాలు గనగళ్ల సత్యవతి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా ఇలా అన్ని వర్గాలు తెలుగుదేశం పార్టీ గెలుపునకు క ృషి చేస్తోందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ పార్టీ కార్యకర్త గోవిందు కు ప్రతినెల ఐదు వేల రూపాయల సహాయాన్ని అందిస్తామని రెహ్మాన్ తెలిపారు. టీడీపీ యువ నాయకుడు సాదిక్ కు తగిన స్థానం ఇస్తామన్నారు.

కాశీ విశ్వనాథ్ కు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, ప్రెస్ రిలేషన్స్ ప్రతినిధిగా నియమించడం ఎంతో సంతోషం అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రెహ్మాన్ అభిమానులు తదితరులు పాల్గొని రెహమాన్ ను ఘనంగా పుష్పగుచ్చాలతో సన్మానించారు.

# వార్డుల్లో కమిషనర్ పర్యటన



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు బుధవారం పెద బడ్డేపల్లిలోని కాపువీధిలో పర్యటించారు. అక్కడ వార్డులోని తిరిగి సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శానిటరీ పనుల విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సస్పెండైన గురుకుల కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్

గొలుగొండ: సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థి మృతి పై నిర్లక్ష్యం వహించిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డి.రాజారావును సస్పెండ్ చేసినట్లు జిల్లా గురుకుల కళాశాలల సమన్వయకర్త ఆర్‌డివి.చంద్రశేఖర్ తెలిపారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో తమ కళాశాలకు మెయిల్ అందినట్లు తెలిపారు. అయితే కళాశాలలో గత వారం రోజుల క్రితం విద్యార్థి బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు దారగెడ్డలో మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా మరొక ఉపాధ్యాయుడుకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు.

## 31న నూకాంబిక అమ్మవారి పండుగ

రోలుగుంట: బుచ్చెంపేటలో ఈ నెల 31వ తేదీన నూకాంబిక అమ్మవారి పండుగ జరగనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గొర్లె సన్యాసినాయుడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆ రోజు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. అలాగే సాయంత్రం ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# భీమిలి డివిజన్ 23, 24వ వార్డులలో టీడీపీ ప్రచారం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 23 మరియు 24వ వార్డు లలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి పార్టీ అభ్యర్థులు భీమిలి అసెంబ్లీ అభ్యర్థి సబ్బం హరి, విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి భరత్ ను తెలుగుదేశం పార్టీ ఎన్నికల గుర్తు అయిన సైకిల్ గుర్తుపై మీ ఓటుని వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తెలిపారు. డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు కోసం చర్చిస్తున్నారని, ప్రతీ కుటుంబం ప్రభుత్వం నుండి ఎదో ఒక పథకం ద్వారా లబ్ది పొందిందారని చెప్పారు.సబ్బం హరి స్థానికులని, ఇంతకు ముందు విశాఖపట్నం మేయర్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా ఉండి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అని అందువలన మీరందరూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాడు.అప్పలనాయుడు, సన్యాసినాయుడు, శేఖర్, కాసరపు నాగ రాజు, కనకల అప్పలనాయుడు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, గాడు ఆనంద్, గూడుపు రాజు, అప్పి కొండ నూకరాజు, కోండ్రు కృష్ణ, వాసుపల్లి వంశీ. రాజగిరి రమణ, తదితరులు పాల్గొన్నారు.


**భారత ప్రభుత్వం**
**వివిధ రకాల మొక్కల సంరక్షణ మరియు రైతుల హక్కుల అధికార సంస్థ**
**వ్యవసాయ, సహకార మరియు రైతు సంక్షేమ విభాగము**
**వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ**
**వెబ్‌సైట్:** www.plantauthority.gov.in

**మొక్కల జన్యు సంరక్షక అవార్డులు**
**రైతు(లు) మరియు వ్యవసాయ సంఘాలకు భారతదేశపు అత్యుత్తమ అవార్డు/బహుమానం/గుర్తింపు**
వివిధ రకాల మొక్కల సంరక్షణ మరియు అభివృద్ధిలో కృషిగానూ అవార్డులు, బహుమానాలు మరియు గుర్తింపును పొందేందుకు రైతులందరూ మరియు వ్యవసాయ సంఘాలకు ఒక అరుదైన అవకాశం

**1. మొక్కల జన్యు సంరక్షణ సంఘ అవార్డు 2016-17 మరియు 2017-18**

**అవార్డు ఏమిటి:** ఒక సంవత్సరంలో ఒకొక్కటి రూ. 10,00,000/- (పది లక్షలు మాత్రమే) చొప్పున గరిష్టంగా ఐదు అవార్డులో ఒక ప్రశంసా పత్రం మరియు ఒక జ్ఞాపిక.

**ఎవరు దరఖాస్తు చేసుకోగలరు:** ల్యాండ్ రేసుల జన్యు వనరులు మరియు ఆర్థిక పరమైన మొక్కలకు సంబంధించిన వాటిని సంరక్షిస్తూ వాటి ఎంపిక మరియు సంరక్షణ ద్వారా వాటి అభివృద్ధి చేసే మరియు ఆవిధముగా ఎంచుకోబడిన మరియు సంరక్షించబడిన వాటిని పివిపి & ఎఫ్ఆర్ యాక్టు, 2001 క్రింద నమోదుకు కాగా వివిధ మొక్కల్లో జన్యు దాతలుగా ఉపయోగించేలా చేసేందుకు కృషి చేసిన గిరిజన, గ్రామ, గ్రామీణ రైతులు సంఘము మరియు వ్యవసాయ సంఘాలు

**2. మొక్కల జన్యు సంరక్షణ రైతు బహుమానం/గుర్తింపు 2017-18**

**బహుమానము ఏమిటి:** గరిష్టంగా 10 మందికి ప్రశంసా పత్రం, జ్ఞాపిక మరియు రూ. 1,50,000/- ( ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే) ఇవ్వబడును.
**గుర్తింపు ఏమిటి:** ప్రశంసాపత్రం, జ్ఞాపిక మరియు రూ. 1,00,000 ( ఒక లక్ష రూపాయలు మాత్రమే) గరిష్టంగా 20 మందికి మాత్రమే
**ఎవరు దరఖాస్తు చేసుకోగలరు:** ల్యాండ్ రేసుల జన్యు వనరులు మరియు ఆర్థిక పరమైన మొక్కలకు సంబంధించిన వాటిని సంరక్షిస్తూ వాటి ఎంపిక మరియు సంరక్షణ ద్వారా వాటి అభివృద్ధి చేసే మరియు ఆవిధముగా ఎంచుకోబడిన మరియు సంరక్షించబడిన వాటిని పివిపి & ఎఫ్ఆర్ యాక్టు, 2001 క్రింద నమోదుకు కాగా వివిధ మొక్కల్లో జన్యు దాతలుగా ఉపయోగించేలా చేసేందుకు కృషి చేసిన రైతులు
**అవార్డు/బహుమనం/గుర్తింపు కొరకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి:** దరఖాస్తు ఫారంను మరియు వివరణాత్మక మార్గదర్శకాలను అధికారిక వెబ్‌సైటు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవటగాని లేదా పివిపి & ఎఫ్ఆర్ అధికార కార్యాలయం నుంచి లేదా రాంచీ, గౌహతి, పాలంపూర్, పూణె మరియు శివమొగ్గ (చిరునామా వెబ్‌సైట్‌లో లభించును) ల వద్ద గల శాఖా కార్యాలయాల నుంచి నేరుగా గాని లేదా పోస్టు ద్వారా గాని అన్ని పనిదినాల్లో ఉదయం 9.00 గం.ల నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు పొందగలరు. దరఖాస్తుల ఆంగ్లం లేదా హిందీలో సమర్పించగలరు. ఎట్టి దరఖాస్తు ఫీజు ఉండదు సమర్పించవలెను.
**అవార్డు/బహుమానం/గుర్తింపు దరఖాస్తులు ఎవరి ద్వారా సమర్పించాలి:** దరఖాస్తులు సదరు పంచాయితీ చైర్‌పర్సన్/కార్యదర్శి బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీ లేదా సంబంధిత జిల్లా వ్యవసాయాధికారి లేదా సంబంధిత రాష్ట్ర వ్యవసాయ విద్యాలయ రీసెర్చ్ డైరక్టరు లేదా సంబంధిత జిల్లా గిరిజనాభివృద్ధి కార్యాలయం ద్వారా పంపగలరు. మొక్కల జన్యు సంరక్షణ సంఘ అవార్డులకు సంబంధించి దరఖాస్తులు సంబంధిత జోనల్ ప్రాజెక్టు డైరక్టరు, ఇండియన్ కౌన్సిల అగ్రికల్చరల్ రీసెర్చ్ వారి ద్వారా కూడా పంపగలరు.

**దరఖాస్తు సమర్పణకై గడువు తేది:** పూర్తి చేసిన దరఖాస్తులు మద్దత సమాచారము, సాక్ష్యం,/వివరాలు/క్లెయిమ్‌లు చేసినందుకు **రుజువులతో ప్రకటన ప్రచురితమైన తేది నుంచి 3(మూడు) నెలల లోపు క్రింది చిరునామాకు చేరేలా పంపవలెను.**

**శ్రీ ఆర్.ఎస్. సెంగర్**
**డిప్యూటీ రిజిస్ట్రార్,**
**వివిధ రకాల మొక్కల సంరక్షణ మరియు రైతుల హక్కుల అధికార సంస్థ**
**వ్యవసాయ, సహకార మరియు రైతు సంక్షేమ విభాగము**
**వ్యవసాయ & రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ**
**ఎస్-2, 'ఎ' బ్లాకు, ఎన్ఎఎస్‌సి, డిపిఎసఎ మార్గ్, తోడాపూర్ ఎదురుగా, న్యూఢిల్లీ - 110012, సంప్రదింపు నెం : 011-25841532**
**ఇ-మెయిల్:** dr-ppvfra@nic.in

**(ఆర్.సి. అగర్వాల్)**
**రిజిస్ట్రార్ - జనరల్, పిపివి & ఎఫ్ఆర్ఎ**

**davp 01146/11/0005/1819**

# విజయభాను సంపాదకీయం

## ఫిరాయింపుల రాజకీయం

రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో మారటం సర్వసాధారణంగా స్వప్రయోజనాల కోసం జరుగుతుంటుంది. ఆయా పార్టీలకు ఉండే మౌలిక సిద్ధాంతాలను బట్టి మారటం ఒకటైతే, సిద్ధాంతాల లో ఎక్కువ తేడాలు లేకున్నా పరిపాలన తీరును చూసి మారటం ఇంకొకటి అయితే, ఇటువంటివి ఏమీ లేకున్నా కృత్రిమ కారణాలను చూపు తూ స్వప్రయోజనాల కోసం మారటం మరొకటి. మరొకస్థాయిలో చూసినప్పుడు, ఎన్నికలకు ముందు, సరిగా ఎన్నికల సమయంలో, ఎన్నికలు ముగిసినాక అంటూ మూడు విధాలైన సమయాలలో ఆ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట గాని ఏది ఆరోగ్యకరం, ఏది కాదు? దేనివల్ల రాజకీయానికి, ప్రజాస్వామ్యానికి మేలు జరుగవచ్చు, దేనివల్ల కాదు? అనే ప్రశ్నలపై ఒక అభిప్రాయానికి రాలేము. ఇప్పుడు ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీ మార్పిడులను చూద్దాము. అక్కడ గత అయిదేళ్లుగా టీడీపీ అధికారంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నాయి. ప్రతిపక్షంలో బీజేపీ, కమ్యూనిస్టులు, జనసేన వంటి మరికొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. వీటిలో జనసేన 2014 ఎన్నికల తర్వాత రంగంలోకి వచ్చిన కొత్త పార్టీ. మొత్తానికి వీటికి అన్నింటికి తమ తమ సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలు ఉన్నాయి. ఏ పార్టీలో ఏ సామాజికవర్గానిది ఆధిపత్యమో అందరికీ తెలుసు. ఏ పార్టీ నాయకుని సామ ర్థ్యం, మంచిచెడులు ఏమిటో ఎవరికీ కొత్తగా చెప్పవలసింది లేదు. గతం లో పరిపాలించింది టీడీపీ అయినందున వారి పరిపాలన గురించి కూడా తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల వేళ అయినందున ఎవరు ఏ హామీ లు ఇస్తున్నారో చూస్తున్నదే. రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొకపార్టీకి మారటం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఇటీవల మామూలుకన్న ఎక్కువగా జరుగుతున్నది. అట్లా మారుతున్న వారు అందుకు చెప్తున్న కారణాలు రెండుచోట్ల వేర్వేరుగా ఉంటున్నాయి. అందులో ఏవి సమంజసమైనవో, ఏవి కృత్రిమమైనవో గ్రహించటం నిష్పాక్షికులైన పరిశీలకులకు కష్టమైన విషయం కాదు. ఈ భిన్నమైన కారణాలు ఆ రెండు రాష్ట్రాలలోని మౌలిక రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతున్నాయనాలి. ఎవరు ఎదుటి వారిని ఏమని విమర్శిస్తున్నారన్నది సాధారణ రాజకీయం అయినందున దానిని ఈ జాబితాలోకి తీసుకురావలసిన అవసరం లేదు. ఇటువంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు, పార్టీ మార్పిడులు జరుగుతున్నాయి. అవి ఎట్లానో గమనించండి. మారుతున్న వారిలో కొందరు కనీసం ఒక సాకుగానైనా ఏదో ఒక కారణం చెప్తుండగా, కొంద రు అసలు ఏమీ చెప్పటం లేదు. ఏదో ఒక కారణం చెప్పే దానిలో అది సాకు మాత్రమేనని స్పష్టంగా అర్థమవుతుంటుంది. అందుకు ఒక మోస్త రు విలువ అయినా కన్పించదు. వినేవారికి నవ్వు వస్తుంది లేదా వెగటు పుడుతుంది. అంతేతప్ప ఆ కారణం నిజం అయి ఉంటుందా అని ఒక క్షణం అయినా ఆలోచించాలనిపించదు. ఉదాహరణ ఒకరు ముఖ్యమం త్రి చంద్రబాబుకు ప్రత్యేక హోదా విషయంలో నిజాయితీ లేదంటారు. ఉత్తరాంధ్ర పట్లనో, రాయలసీమ పట్లనో ఏదో ఒక నియోజకవర్గం పట్ల, ప్రాజెక్టు పట్ల, సామాజికవర్గం పట్ల శ్రద్ధ లేదంటారు. చంద్రబాబుకు ఇవి ఉన్నాయని, అయినప్పటికీ వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన టం లేదు. ఇవన్నీ నిజమే అయి ఉండవచ్చు. కానీ పార్టీ ఇప్పుడు మారుతున్న వారికి ఇదంతా గత అయిదేళ్ల కాలంలో గుర్తురాలేదు. పార్టీలు మారే వారిలో కొందరు ఇటువంటి సాకులు వెతకటం ఎప్పుడై నా, ఎక్కడైనా ఉన్నదే. కానీ దానిస్థాయి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కన్పించినంతగా లోగడ కనీసం ఉమ్మడి రాష్ట్రంలో లేదు. దీనిఅర్థం చంద్రబాబు ఒక బాధితులు అవుతున్నారని కాదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమాజం వివిధ కారణాల వల్ల ఇంతగా పతనమైందనే మౌలి క మార్పును గుర్తించాలి. ఈ స్థితికి చంద్రబాబు ఎంత బాధితులో అంత దోషి కూడా. ఈ పతనానికి వీరంతా కారకులు. వీరంతా బాధితులు. తెలంగాణ విషయానికి వస్తే, ఇక్కడ ఇతర పార్టీల నుంచి అధికారపక్షంలోకి మారుతున్న వారు అభివృద్ధి, సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన, నాయకత్వ బలం అనే కారణాలను చూపెడుతున్నారు. ఇందులో ఒక విచిత్రం ఉంది. పార్టీలోకి మారే వారిలో ఎందరికి ఇవే నిజమైన కారణాలు అవుతున్నాయో తెలియదు గాని, అవి తోసిపుచ్చలేనివి మాత్రం కాదని గమనించాలి. గత అసెంబ్లీ తీర్పు ఇందుకు ధృవీకరణం. అది చాలదన్నట్లు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు అన్నీ గణనీయంగా బలహీనపడుతున్నాయి. తిరిగి కోలుకోగల సూచనలు కనుచూపు మేరలో లేవు. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజకీయమే ఆ పద్ధతిలో పతనమవుతుంది.

### ఈసారికి అవకాశం ఇవ్వండి..

# విశాఖను అభివృద్ధి చేస్తా

### విశాఖ పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థుల వినతి




డాబాగార్డెన్స్: తమను విశాఖ లోక్ సభ ఎంపీలుగా గెలిపిస్తే విశాఖ నగరాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచే విధంగా అభివ ృద్ధి చేసి చూపిస్తామని విశాఖ లోక్ సభ స్థానానికి అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన బిజెపి పార్టీ నుంచి పురంధరేశ్వరి, టిడిపి పార్టీ నుంచి శ్రీభరత్, కాంగ్రెస్ పార్టీ నుంచి పెడాడ రమణ కుమారి, జనసేన పార్టీ నుంచి వి.వి. లక్ష్మీనారాయణ, వైఎస్సార్సీపీ నుంచి ఎంవివి. సత్యనారాయణలు పేర్కొన్నారు.

బుధవారం మేఘాలయ హోటల్‌లో విజెఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ లోక్సభ ఎంపీ అభ్యర్థు లతో ముఖాముఖి కార్యక్రమంలో పేడాడ రమణకుమారి మాట్లాడుతూ తాను గత ఆరు సంవత్సరాల నుంచి రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగంలో ఇతర పార్టీ పదవిల్లో కొనసాగుతూ ఉన్నానన్నారు.ఇంతవరకు కేంద్రం పోలవరానికి నిధులు ఇవ్వలేదని, ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించలేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీలను ఇప్పటి వరకు మోడీ నెరవేర్చలేదని ఆమె దుయ్యబట్టారు. విశాఖకు పూర్తిస్థాయిలో రైల్వే జోన్ ప్రకటించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సత్యనారాయణ మాట్లాడుతూ తాను విశాఖ వాసిగా గత 20 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై ఉన్నా అన్నారు. ప్రజలందరికీ పేరుగాంచిన బిల్డర్‌గా సుపరిచితమే అన్నారు. తాను రైతు కుటుంబంలో నుంచి ఈ స్థాయికి ఎదగాన న్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. బిజెపి విశాఖ లోక్సభ అభ్యర్థి పురంధరేశ్వరి మాట్లాడుతూ దేశంలో ఉన్న 17వందల రాజకీయ పార్టీలకు అతీతంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందన్నారు. తమ పార్టీ కుటుంబ నేపథ్యం లేని పార్టీ గా అభివర్ణించారు. బిజెపిలో సామాన్య కార్యకర్త కూడా ప్రధానమంత్రిగా ఎదిగే అవకాశం ఉంది అన్నారు. ప్రధాని మోడీ దేశ సేవకుడిని అనే చెప్పుకుంటారు తప్ప గొప్పలకు ఎప్పుడు పోలేదన్నారు. తమ పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని అనుసరించి ముందుకు సాగుతుందన్నారు. దేశంలో బిజెపి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను బడుగు బలహీన నిరుపేద మహిళలు అన్ని వర్గాలకు అందించిందన్నారు. అవినీతి లేని పాలన చేయాలన్నది బీజేపీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రైతులకు స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ మేరకు న్యాయం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. ఇంతకు మునుపు కూడా విశాఖ ఎంపీగా పని చేశానని ఆ కాలంలో విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు, విమానాలు రాత్రి వేళలో ల్యాండ్ అవడానికి సౌకర్యాలు తానే తెచ్చినట్లుగా తెలిపారు. విశాఖపట్నంలో పొల్యూషన్ తగ్గించడానికి క ృషి చేస్తానన్నారు. విభజన హామీలను త్వరలోనే నెరవేర్చుటకు పార్టీ తన వంతు క ృషి చేస్తోందన్నారు.

తెలుగుదేశం పార్టీ లోక్సభ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. తాను చిన్నప్పటి నుంచి రాజకీయాలను చూస్తూ పెరిగాను అన్నారు. తన తాత ఎంవీవీఎస్ మూర్తి అందించిన పాలన కంటే మెరుగైన సేవలను అందించుటకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ చక్కటి విజనరీ కలిగిన పార్టీ గా అభివర్ణించారు. హుదూద్ తర్వాత విశాఖపట్నంలో అభివ ృద్ధి ఎంతో జరిగిందన్నారు. టిడిపి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు.

జనసేన పార్టీ విశాఖ లోక్సభ అభ్యర్థి వి.వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇండియాలో విశాఖపట్నం ప్రతిబింబిస్తుంది అన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే విశాఖలో భూ మాఫియా, భూకబ్జాలను అరి కడతా అన్నారు. విశాఖను స్మార్ట్ సిటీ, సేఫ్ సిటీ, హ్యాపీ సిటీ గా మారుస్తామన్నారు. 2025 సంవత్సరానికి దేశంలో 70 శాతం యువత పెరుగుతుందని ఆ యువతను చక్కటి మార్గంలో నడిపించడానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తానన్నారు. తన తండ్రి విశాఖపట్నంలో ఇంతక్ను పూర్వం ఏడు సంవత్సరాలుగా పని చేశారని, తన తల్లి గర్భం నుంచి విశాఖపట్నాన్ని చూశానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తాను చేయబోయే కార్యక్రమాలను బాండ్ పేపర్ పై రాసి ప్రజలకు ఇస్తానని తాను మాట తప్పినట్లైతే ప్రజలందరూ తగిన చర్యలు కూడా తీసుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి జె ఎఫ్ పాలకవర్గ సభ్యులు గంట్ల శ్రీనుబాబు, నాగరాజు పట్నాయక్, దుర్గారావు, ఎం యస్ ఆర్ ప్రసాద్, గిరి, నానాజీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న సీఎం అయితే

# విశాఖ రూపురేఖలు మారుతాయ్

### విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ పార్లమెంటు జనరల్ సెక్రటరీ గండి జ్యోతి



విశాఖపట్నం : వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, రాజన్న రాజ్యాన్ని తెచ్చి ప్రజలకు నవరత్నాలు అందిస్తారని విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ పార్లమెంటు జనరల్ సెక్రటరీ గండి జ్యోతి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజన్న పాలనను మరోసారి జగనన్నలో చూసుకోవడానికి విశాఖ జిల్లా ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, పాదయాత్ర ద్వారా జగనన్న అన్ని ప్రాంతాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారని, అందులో విశాఖ జిల్లాకి తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు చెప్పిన విషయాన్ని జిల్లా వాసులు గుర్తుపెట్టుకోవాలన్నారు. వైఎస్సార్సీకి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు అన్ని అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులను గెలిపించి జగనన్నకి బహుమతిగా ఇస్తే మనందరికీ నవత్నాలను తిరిగి బహుమతిగా జనగన్న ఇస్తారని అన్నారు. జిల్లాతోపాటు, నగరంలోని ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులుగా నిలబడ్డ ప్రతీ ఒక్కరికీ ప్రజలు ఇప్పటికే బ్రమ్మరథం పడుతున్నారని అదే ఉత్సాహంలో వైఎస్సార్సీపీ ఫ్యాను గుర్తుకే ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### బలమైన శక్తిగా

# ఉత్తర నియోజకవర్గం



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గం లో బలమైన శక్తిగా అవతరిస్తునది. కాంగ్రెస్, జనసేన, వైసిపి, బిజెపి పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద సందడి నెలకొంది. జీవీఎంసీ 31, 32, 33, వార్డులకు చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు 50 మంది ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నేత కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

### 35 వార్డు శాంతి నగర్ పెద్దలతో కె కె రాజు ఆత్మీయ సమావేశం



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 35 వార్డు శాంతి నగర్ లో, గ్రామ పెద్దలతో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మనకు మన పిల్లలకు మంచి భవిష్యత్తు కు ఉపయోగపడే నవరత్నాలు పథకాలు మన జగనన్న తీసుకొస్తున్నారని కావున ఒక్కసారి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసే అవకాశం కల్పించాలశీటే ప్రతి ఒక్కరూఫ్యాన్ గుర్తు పై ఓటు వెయిస్తూ మీ ప్రక్కన ఉన్న వారికి చెప్పి ఓటు వేయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 35 వ వార్డు అధ్యక్షుడు కట్టుమురి సతీష్ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### వైస్సార్ పార్టీ అభ్యర్థి

# కేకే రాజును బలపరచాలి



విశాఖపట్నం : మాధవదార వుడా కమ్యూనిటీ హాల్ నందు వైస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్ర మౌళి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గం లో గల పాస్టర్లు అందరూ ఒక్క దగ్గర సమావేశం అయినారు.

ఈ సమావేశంలో అందరు కలిసి ప్రార్ధన అనంతరం కె కె రాజుని భళాపర్చాలని నిర్ణయం తీసుకొన్నారు. ఈ సమావేశం లో 250 పాస్టర్లు ప్రార్ధన చేస్తుండగా కె కె రాజు మరియు చంద్ర మౌళి హాజరై ఇంత మంచి నిర్ణయం తీసుకొనందుకు అందరిని అభినందనలు తెలిపారు. పాస్టర్లకు రెవ.రవి ప్రసాద్ దైవ వాక్యాన్ని అందించారు.

ఈ కార్యక్రమం అంతటిని 39 వ వార్డ్ ప్రెసిడెంట్ పప్పల సునీత, పాస్టర్ దేవనందం మరియు వారి బృందం నడిపిపించారు. పాస్టర్ బెంజమం, పాస్టర్ ఇస్సాక్, పాస్టర్ ఫ్రాన్సిస్, పాస్టర్ రవి, మైనారిటీ ప్రెసిడెంట్ సోనీ పాల్గొన్నారు.

## గెలుపు నల్లేరు మీద నడకే..... మంత్రి గంటా



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం లో గెలుపు తనకు నల్లేరు మీద నడకేనని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నరసింహ నగర్ లోని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. ఉత్తర నియోజకవర్గం లో టిడిపి భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో 115 సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. భీమిలి ప్రాంతాన్ని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన విధంగానే ఉత్తర నియోజకవర్గం కూడా అభివృద్ధి చేస్తానని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లను కేటాయిస్తా మన్నారు. రానున్నది చంద్రబాబు ప్రభుత్వమేనని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా 34వ మాజీ కార్పొరేటర్ ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం లో ఏ వార్డు లోనూ రానంత మెజారిటీని,ఈ వార్డులో గంటా శ్రీనివాసరావుకు బహుమతిగా ఇస్తానని అన్నారు. అనంతరం 34 వ వార్డు మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో వైసీపీకి , బిజెపి కాంగ్రెస్ లకు చెందిన చొక్కాకుల యువజన సంఘం సభ్యులు, సంతోషిమాత కాలనీ మహిళలు మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి మంత్రి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత భరణి కాన రామారావు , పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, వార్డ్ ఇంచార్జ్ బూత్ కన్వీనర్లు , పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

## ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ ఐ టి వింగ్ ప్రచారం



విశాఖపట్నం : ఉత్తర నియోజకవర్గశీలో గల వైస్సార్ కాంగ్రెస్ ఐ టి వింగ్ ప్రచారం సభ్యులు బస్సు యాత్ర నియోజకవర్గ లో గల సీతమ్మధార రైతు బజార్ నుండి మాధవదార వరుకు గల పలు ప్రాంతాల్లో పర్యటించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న నవరత్నాలు పథకాలు గురించి ప్రచారం చేసి కరపత్రాలు పంచుతూ ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మన కె. కె.రాజు ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ శర్మ తో పాటు ఐ టి వింగ్ ప్రచారం సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా పెందుర్తి టిడిపి అభ్యర్ది బండారు హాజరు

పరవాడ : పరవాడమండలము గొర్లివానిపాలెం పంచాయితీ పరిదిలో బుధవారము మండల తెలుగుదేశపార్టి కార్యాలయాన్ని ప్రారంభిం చారు.

ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా టిడిపి పెందుర్తి అభ్యర్ది బండారు సత్యనారాయణ మూర్తి హజరై అయన చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరము అయన మాట్లడుతూ రాష్టము అభివృద్ది చెందుతోంది అంటే తెలుగుదేశము పార్టితోనే సాద్యపడతుందని అన్నారు. మరల తెలుగుదేశము పార్టి అదికారములోకి రావడము తథ్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, వివరాలను ప్రజలకు అందరికీ అవగాహన కలిగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగన్‌కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని తాకట్టుపెట్టినట్టేనని చెప్పారు.

ఈకార్యక్రమంలో జడ్పిటిసి పైలజగన్నాదరావు,ఎంపిపి మాసవరపు అప్పలనా యుడు,గొర్లివానిపాలెంమాజీ సర్పంచ్ గొర్లికనకారావు, వియ్యపుచిన్నా,రెడ్డిశ్రీనువాసురావు, మండలములో గల ఎంపిటిసిలు,తాజా మాజీ సర్పంచ్లు, నాయకులు తథితర్లు పోల్గోన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**ప్లాట్లు అమ్మకంనకు గలవు**

సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

# ఐదుగ్రామాలలో నీటి కష్టాలు

అనంతగిరి : అనంతగిరి మండలంలో రొంపల్లి పంచాయతీ లో ఐదుగ్రామాలలో నీటి కష్టాలతో అలమటించి పోతున్నారు. పంచాయితీ పరిధిలో ని ధబ్లబపాడు,చిన్నకొనెల, పసిని,భూరుగు, గుడెం, గ్రామప్రజలు మూడువందల కుటుంబాలు 1200 మంది జనాభా నీటికుంటలు,పై ఆధారపడి చాలి చాలని నీటితో దాహం తీర్చువాల్సిన పరిస్థితి గిరిజనులకు ధీన పరిస్థితి ఏర్పడింది అయితే మండల కేంద్రానికి సుమారుగా 100 కి,,మీ,, దూరంగా ఉండమే వారు చేసుకున్న పాపానికి అధికారులు ప్రజాప్రతినిధులు తొంగిచూసేవారే కరు అయిందని గ్రామస్థులు వాపోతున్నారు పసిని గ్రామంలో గత సంవత్సరం లో గ్రావిటీ పైపు లైన్ మంజూరు అయినప్పటికి ఇప్పటిదాకా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని 5 గ్రామాలకు సత్వరమే త్రాగు నీరు అందించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సబ్‌జైలు నుంచి ఖైదీ పరారీ

యానాం : స్థానిక ప్రభుత్వ ఐటిఐ పక్కనున్న స్పెషల్ సబ్ జైలు నుండి బొమ్మిడిరాజు అనే ఖైదీ పరారయ్యాడు. దొంగతనం కేసులో అనుమానితుడుగా వున్న రాజులు పోలవరం మండలం భైరవపాలెం నివాసి. ఈ నెల 16వతేదీన దొంగతనం కేసులో అతనిని అరెస్టు చేసి సబ్‌జైలుకు తరలించారు. కేసు నిమిత్తం యానాం సబ్‌కోర్టుకు వారంరోజులు క్రితం తీసుకొచ్చి హాజరుపరిచి తిరిగి తీసుకెళ్తుండగా పారిపోగా పోలీసులు పట్టుకుని జైలుకు తరలించారు. జైలు ప్రహరీకి విద్యుత్ ఫెన్సింగ్‌తో 20 అడుగులు ఎత్తు దూకి పరారవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజు పారిపోయిన విషయం గురించి జైలు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో యానాం సిఐ ఆర్.భక్తవత్సలం, ఎస్సై శేరు నూకరాజు బృందం సబ్‌జైలు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. హత్యకేసులో శిక్ష అనుభవిస్తున్న చెక్కా శ్రీను 3 నెలలు కిందట యానాం సబ్‌జైలు నుండి పరారయ్యాడు.

# విద్యార్థులకు మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దీవిస్ కంపెని వారి ఆద్వర్యంలో భీమిలి మండలం టి.నగరప్పాలెం పంచాయతీ పరిదిలో ఎం.పి.పి. స్కూల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో సుమారు అరవై మంది విద్యార్థులకు చెక్ చేసి మందులు అందజేశారు. ఇందులో దీవిస్ సామాజిక సేవా విభాగం అదికారి ఇ ఎస్ నాగరాజు, మోహనరావు, హెచ్ ఎం లు సౌదామిని, గోవిందరావులు పాల్గొన్నారు.

# బీజేపీకి నారాయణమూర్తి రాజీనామా

చీడికాడ : బిజెపిలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లేదని అందువల్లనే తాను పార్టీకి, పదవికి రాజీనామా చేస్తున్నా నని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కురచా నారాయణమూర్తి అన్నారు. మండలంలోని అప్పలరాజు పురం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యేగా నామినేషన్ వేసిన రోజు కూడా ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్న తనకు సమాచారం ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజీనామ లేఖను జిల్లా అధ్యక్షులు పొన్నగంటి అప్పారావుకు పంపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన అనుచరులతో చర్చించి ఏ పార్టీలో చేరేది నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు.

# విద్యార్థులకు అవగాహన

చీడికాడ : 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్‌కు గీటురాయి అని మహిళా సమతా సొసైటీ ప్రతినిధి హరి ప్రసాద్ అన్నారు. మండలంలోని తురకలపూడి ఉన్నత పాఠశాలలో స్కిల్ డెవలప్ మెంట్‌పై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్‌లో ఉన్నతస్థానాలు చేరుకోవడానికి టెన్త్ తరువాత ఎన్నో మార్గాలు ఉన్నాయన్నారు. వైద్యం, ఇంజనీరింగ్, వృత్తి విద్య తదితర కోర్సులు అభ్యసిస్తే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమతా సొసైటీ కార్యదర్శి నాగమణి, హెచ్‌ఎం శంకరరావు, నాయుడు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.216/2019**
**I.A.30/2019**
**Between**
**Sri Dantuluri Siva Rama Krishna Raju ...Plaintiff**
**And**
**Sri Pothineni Srinivas ...Defendant**
**To :**
**Pothineni Srinivas S/o.Pattabhi Rama Rao,**
**Flat No.201, Sai Mohan Arcade,**
**Bhanu Nagar, H.B.Colony,**
**Visakhapatnam-530022.**

**NOTICE**

Please take notice that the above suit and I.A. stands posted to **09-04-2019** for your appearing before the Honourable Court by **10-30 AM** before the Honourable Court. The Plaintiff filed the above suit for recovery of **Rs.4,68,863/-** with subsequent interest and other reliefs. The Plaintiff filed the above I.A. for attachment of the amounts payable by the APSRTC, Visakhapatnam to you under the hire of buses. Your failure before the Honourable Court on **09-04-2019 at 10.30 AM,** the suit and application will be decided at your absence.

**S.NAGESH KUMAR**
**Advocate**
**36-16-1, Kancharapalem,**
**Visakhapatnam.**

Visakhapatnam
Date: -28-03-2019

## అప్పన్న కళ్యాణానికి
# రధసారధికి ఆహ్వానం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనారసింహ స్వామివారి వార్షిక కళ్యాణమహోత్సవం ఏప్రిల్ 16 న జరగనున్న నేపథ్యంలో కళ్యాణోత్సవం నాడు సాయంత్రం అత్యంత కన్నులపండుగగా జరగనున్న రథాయాత్రలోని రథాన్ని దగ్గరుండి నడిపించే రధసారధి కదిరి లక్ష్మణ్ రావు అప్పన్న తొలి ఆహ్వాన పత్రికను సింహాచలం దేవస్థానం తరపున ఆలయ ఏఈఓఆర్‌విఎస్ ప్రసాద్ రధసారధికి అందజేసి కళ్యాణానికి ఆహ్వానం పలికి అప్పన్న రథానికి సారథిగా వ్యవహరించి రథయాత్రను ద్విగ్విజయంగా నడిపించమని ఆహ్వానం పలికారు.

# చలివేంద్రం ప్రారంభం



విశాఖపట్నం : శివయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించబడినది. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న 41వవార్డు జంక్షన్ ప్రాంతంలో ట్రస్టు ఛైర్మన్ దాసరి శివ శంకరరావు చేతుల మీదుగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ వేసవి తాపానికి పాదచారులకు మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడం సంస్థ ఛైర్మన్ దాసరి శివ శంకర్ సెక్రటరీ కె.అప్పలరాజు, వెంకటేష్, గణేష్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబ్బవరం మండలంలో
# బండారు ఎన్నికల ప్రచారం

సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి నేడు 28వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు సబ్బవరం మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని మండల పార్టీ అధ్యక్షులు ఎమ్.మహలక్ష్మి నాయుడు విలేకర్లకు తెలిపారు. మొగలిపురం గ్రామంలోని బండమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని మల్లునాయుడుపాలెం, గుల్లేపల్లి, ఎల్లుప్పి, మర్రిపాలెం, బుదిరెడ్డిపాలెం, అయ్యన్నపాలెం, కిల్లివానిపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుండి ఇరువాడ, సబ్బవరం, జోడుగుళ్లు, పెదనాయుడుపాలెం, ఆదిరెడ్డి పాలెం, గొర్లివానిపాలెంలలో కొనసాగిస్తారని తెలిపారు.కావున నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బండారు ఘన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## 49వ వార్డులో
# బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృత ప్రచారం



ములగాడ: జీవీఎంసీ 49 వ వార్డు బిజెపి అధ్యక్షులు పంచదార్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రచారాన్ని బుధవారం సాయంత్రం చేపట్టారు ప్రచారానికి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బుద్ధ చంద్రశేఖర్ ప్రచారాన్ని ప్రారంభించి మల్కాపురం పురవీధుల్లో ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ కరపత్రాలను వ్యాపారస్తులకు పంచుతూ ప్రధాన మంత్రి మోడీ అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించారని ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయినా రైతులను ఆదుకుని వారికి వ్యవసాయాన్ని మరింత పెంచే విధంగా రుణాలను మంజూరు చేశారని అదేవిధంగా పేదవాడికి గృహాలను మంజూరు చేశారని మోడీ స్వచ్ఛ భారత్ ను భారతదేశం అంతా విస్తరించేలా కృషి చేశారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి పట్టంకట్టి అదేవిధంగా విశాఖ పార్లమెంట్ అభ్యర్థి అయిన దగ్గుబాటి పురందేశ్వరి పశ్చిమలో పోటీ చేస్తున్న నన్ను కూడా మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తు వేసి పార్టీని విజయం లోకి తీసుకొని రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ఎగ్జిక్యూటివ్ నంబర్ పోలిమెరా శెట్టి శ్రీనివాసురావు పవన్ కుమార్ జనా సత్యనారాయణ నర్సింగ్ రావు అధిక శాతంలో మహిళలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మశ్రీ ధర్మ రథానికి బ్రహ్మరథం

చోడవరం : మండలంలో బొల్లవీధిలో ఎలక్షన్ ప్రచారంలో అడుగడుగునా ధర్మశ్రీ ధర్మ రథానికి బ్రహ్మరదం పట్టిన జనసమూహం కార్యకర్తలు తెలుగింటి ఆడపడుచులు తమయొక్క కన్నీటి ఆనంద భాష్పలు తో తమయొక్క సమస్యల వెల్లువను విన్నవించుకోవడంతో ధర్మశ్రీ మీకన్నీటి సమశ్యలను తుడిచే సమయం ఆసన్నమైనదంటూ జగనన్న వస్తే నవరత్నాల ద్వారా మీ జీవితాలకు వెలుగునిస్తాడంటూ వాళ్లకు భరోసా ఇచ్చారు మీకు రైతు భరోసా నాలుగు సంత్సరాలకు పన్నెండువేల ఐదువందల రూపాయలు ప్రతిరైతు కుటుంబానికి యాభైవేలు ఇస్తాడంటూ ధర్మశ్రీ అన్నారు.

# శ్రీభరత్ మాతృమూర్తి రుషికొండలో ప్రచారం



విశాఖపట్నం : తెలుగు దేశం పార్టీ తరుపున లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి మనువడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాతృమూర్తి ఎమ్,శ్రీమణి రుషికొండ పరిసర గ్రామాలలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉన్నత విద్యావంతుడు, యువ పారిశ్రామిక వేత్తగా మన్ననలు అందుకుంటున్న తన కుమారుడు శ్రీభరత్ ను గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. అదర్శభావాలు గల శ్రీభరత్ వంటి యువ నాయకులను దేశ అత్యున్నత చట్టసభకు పంపటం విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అమె పేర్కొన్నారు.పారిశ్రామిక విద్యారంగాలపై లోతైన అవగాహన కలిగిన శ్రీభరత్ విశాఖ పార్లమెంట్ సభ్యుడుగా ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తారని అమె హమి ఇచ్చారు.కార్యక్రమంలో పెద్దఎత్తున స్థానిక తెలుగు దేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా : ద్రోణంరాజు



విశాఖపట్నం : ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ద్రోణంరాజు అన్నారు. బుధవారం 23, 29 వార్డుల్లో రీడింగ్ రూం, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం మీదుగా బెండపూడివారి వీధి, ఏవీఎన్ కళాశాల డౌన్, కొబ్బరితోట తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు ఓట్లను అభ్యర్థిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అప్పుడు నా హయాంలో తప్ప ఇంతవరకు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కానరావడం లేదని చెప్పారు. గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి నన్ను మరోసారి గెలిపించాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి పాలన కావాలంటే ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని, జగన్ ముఖ్యమంత్రి అయితే అవే పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, కంటుమచ్చు తాతారావు, వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, 23వ వార్డు అధ్యక్షుడు ఎం రాజు, 29వ వార్డు అధ్యక్షురాలు తోట పద్మావతి, జి.శ్రీనివాసరావు, గాలి పార్వతి, లింగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకురాలు



యానాం : పుదుచ్చేరి పార్లమెంటు నియోజకవర్గానికి ఏప్రిల్ 18న ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో యానాం వచ్చిన ఎన్నికల పరిశీలకురాలు సోమాభట్టాచార్జిబసు నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్‌రూంలను పరిశీలించారు. పశ్చిమ బెంగ్లా రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్న బసు వినియోగదారుల వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ఉద్యోగులకు సర్వశిక్ష అభియాన్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. పోలింగ్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. మిని సివిల్ స్టేషన్ కార్యాలయంలో, స్ట్రాంగ్‌రూంలలో ఇవిఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శివరాజ్‌మీనా, సూపరిడెంట్ పెసల సూర్యనారాయణ బృందం పాల్గొన్నారు. యానాంలో ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై ప్రజలు ఎవరైనా తనను కలవాలనుకుంటే ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ప్రభుత్వ అతిథి గృహంలోని విఐపి సూట్ 101లో అందుబాటులో ఉంటానని సోమా భట్టాచార్జిబసు తెలిపారు.

తనను 9505420424 ఫోన్ నెంబరు ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ మెడికల్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం



భీమునిపట్నం : సంగివలస ఎన్.ఆర్.ఐ. లో ఎం.బీ.బీ.ఎస్. లో రెండవ బ్యాచ్ పూర్తయిన సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ టి.ఎస్.రవికుమార్‌లు హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిధి, గౌరవ అతిదులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కల్పనా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2012 లో 150 మంది విద్యార్థులతో మొదలైనదని ఈ కళాశాలలో నేడు రెండవ బ్యాచ్ వైద్య విద్యా కోర్సు ను పూర్తి చేసి 131 మంది డాక్టర్స్ విజయవంతం గా బయటకువెళుతున్నారని ఆమె అన్నారు . అనీల్ నీరు కొండ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు నీరుకొండ బి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ విత్తనం నాటిన ఈ సంస్థ అందరి సహకారంతో ఇప్పుడు మహా వృక్షం మయిందని, ఎంతో మంది పేదలకు ఉచిత వైద్యంతో పాటుగా, ఉచిత ఆపరేషన్లు,ఉచిత మందులు అందిస్తు న్నామని అన్నారు. ఈ రోజు విద్యార్థులు డాక్టర్లు గా పట్టా పొందడం ఎంతో సంతోషంగా వున్నాదని అన్నారు.ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన ఆచార్యులు మెరుగైన సదు పాయలు ఉన్నాయని అన్నారు. గౌరవ అతిధి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణ గురించి పలు సూచనలు అందించారు.నాటి తరం కన్నా నేటి తరానికి వైద్య వృత్తిలో ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వైద్య వృత్తి ని సేవాభావంతో నిర్వతించాలని. అందరకి సేవా చేసే అవకాశం ఒక్క వైద్య వృత్తి లో మాత్రమే వుందని ఆబిప్రాయం వ్యక్తం చేసారు. అతిదుల చేతుల మీదుగా వైద్య వృత్తి లో ఉతీర్ణులైన వారికి పట్టాలు అందించారు.

# పెందుర్తి నియోజకవర్గంలో వైసీపీ జెండాలు ఎగరాలి

## రోజురోజుకి వైసీపీలోకి చేరికలు-అథీఫ్‌రాజ్



సబ్బవరం : పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి విజయం సాధించి వైసిపి జెండాలు ఎగరాలని అన్నంరెడ్డి అథీఫ్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం వైసిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా అథీఫ్‌రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అథీఫ్‌రాజ్ మాట్లాడుతూ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి విజయం సాధించాలి తద్వారా జగన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. త్వరలో రాజన్న రాజ్యం వస్తుందని అన్నారు. నవరత్న పథకాలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రబాబు రోజుకో మాట రోజుకో దరువు వేస్తున్నారని ఆయనకు మతి భ్రమించిందన్నారు. జగనన్న పెట్టిన పథకాలను కాపీ కొట్టి అమలు చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి సొంత పథకాలు లేవా అని ప్రశ్నించారు. అనంతరం కర్రి బాబు ఆధ్వర్యంలో కొంత మంది వైసిపిలోకి చేరారు.వారిని సాదరపూర్వకంగా ఆహ్వానించి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, మాజీ సర్పంచ్ మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీను, తుంపాల అప్పారావు, సాలాపు వెంకటేశ్వరరావు, వడ్డాది అప్పలరాజు, బలిరెడ్డి కనకరాజు, కొటాన కోటయ్య, టి.శేఖర్, కేశవరావు, సబ్బవరపు సత్యనారాయణ, (బుజ్జి) పరవాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఎన్నికల పోలింగ్‌కు రె'ఢీ'

## ఉత్తరాంధ్ర నుంచి ఎంపి సీట్లుకు 82.. 24 నామినేషన్ల తిరస్కరణ
## అసెంబ్లీకి 478 నామినేషన్లు దాఖలు.. 110 నామినేషన్లు తిరస్కరణ

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర 5 ఎంపీ సీట్లకు సీట్లకు 82 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. అసెంబ్లీ స్థానాలకు 478 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. ఇందులో ఎంపీ స్థానాలకు దాఖలు చేసిన నామినేషన్లో 24నామినేషన్ పత్రాలను తిరస్కరించారు. అసెంబ్లీ స్థానాలు సంబంధించి 110 నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగింది. విశాఖ,అనకాపల్లి, అరకు లోక్ సభ స్థానాలకు, 15 అసెంబ్లీ స్థానాలకు దాఖలైన నామినేషన్లు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం వాటిలో కొన్నిటిని తిరస్కరించింది. విశాఖ జిల్లాలోని లోక్ సభ స్థానాలకు దాఖలైన మొత్తం 52 నామినేషన్ పత్రాలలో 17 నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. విశాఖ లోక్ సభకు 24 మంది అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీల తరఫున స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు పత్రాలు దాఖలు చేయగా వాటిలో 10 నామినేషన్ పత్రాలను విశాఖ లోక్ సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ వాటిని పరిశీలించి నియమ నిబంధనలు పాటించకపోవడంతో ఆయన తిరస్కరించారు. అనకాపల్లి లోక్ సభ స్థానానికి 14 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా వీటిని పరిశీలించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ జి. సృజన 4 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను నిబంధనలు పాటించకపోవడంతో తిరస్కరించారు. విశాఖపట్నం జిల్లా 15 నియోజకవర్గాలలో 247 అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా వాటిలో 47 నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తిరస్కరించడం జరిగింది. ఈ నెల 27,28 తేదీల్లో నామినేషన్ పత్రాలు ఉపసంహరణకు గడువు ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె భాస్కర్ తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లాలో లోక్ సభ స్థానానికి 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 4 నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. శ్రీకాకుళంలో శాసనసభ స్థానాలకు 120 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా వాటిలో 36 నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. విజయనగరం జిల్లాలో లోక్ సభ స్థానానికి 17 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా వాటిలో 3 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. విజయనగరం జిల్లాలో శాసనసభ స్థానాలకు 111 నామినేషన్లు దాఖలు కాగా వాటిలో 27 నామినేషన్ పత్రాలను నిబంధనలకు పాటించకపోవడంతో వాటిని ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఉత్తరాంధ్రలో లోక్ సభ స్థానాలకు మొత్తంగా 82 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వాటిలో 24 నామినేషన్లు ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఉత్తరాంధ్రలో శాసనసభ స్థానాలకు మొత్తం 478 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 110 నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు.

## టిడిపిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

### సునీల గజపతిరాజు



విజయనగరం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరిం చాలని అశోక్ గజపతిరాజు సతీమణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునీల గజపతిరాజు కోరారు. గొల్లల పేట మాజీ సర్పంచ్ ఈగల రమణ ఆధ్వర్యంలో 100 కుటుం బాలకు చెందినవారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే ముడిదాం గ్రామానికి చెందిన 50 కుటుంబాలకు చెందినవారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సునీల గజపతిరాజు పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలన పట్ల ఆకర్షితులై ప్రతీరోజు తెలుగుదేశం పార్టీలోకి అధిక సంఖ్యలో ఇతర పార్టీ నాయకులు వచ్చి చేరడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో శ్రమిస్తున్నారని, నిద్రాహారాలు మాని ప్రజలకోసం ఎంతో కష్టిస్తున్నారని, ఆయనకు మరోమారు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వడం చారిత్రాత్మక అవసరమన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అదితి గజపతిరాజును, ఎంపీగా అశోక్ గజపతిరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐవిపి రాజు, బొద్దల నర్సింగరావు, సైలాడ త్రినాధ్, డా.వి.ఎస్.ప్రసాద్, ఎస్ఎన్ఎం రాజు, ఈగల సత్యారావు యాదవ్, కంది సాయిజగ్గారావు, తుంపల్లి రమణ, వేచలపు శ్రీనివాసరావు, కెంగువ శ్రీను, పడాల రామకృష్ణ, మజ్జి పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలనలోకి వస్తే రుణమాఫీ

### కాంగ్రెస్ అభ్యర్థి సతీష్‌కుమార్



విజయనగరం : తాము అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఏడాదికి నాలుగు గ్యాస్ కనక్షన్లు ఉచితంగా ఇస్తుందని విజయనగరంఅసెంబ్లీ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా సుంకరి సతీష్‌కుఉమార్ అన్నారు. స్థానిక బాలాజీ నగర్ శ్రీనివాసకాలనీల్లో బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి డ్వాక్రా మహిళల గ్రూపునకు 2 లక్షల వరకురుణామాఫీ చేస్తామని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఓటును కాంగ్రెస్ పార్టీకి వేస్తే అభివృద్ధిని కోరుకున్నవారు అవుతారని ఆయన తెలిపారు.

## డయల్ యువర్ కలెక్టర్‌కు అనూహ్య స్పందన



విజయనగరం : ఎన్నికలు సమర్ధవంతంగా, సజావుగా ప్రశాంతంగా నిర్వహించటంతో పాటు ఓటింగ్ వాతం పెంచాలని ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ డయుల్ యువర్ కలక్టర్ కార్యక్రమం ఉదయం నిర్వహించారు. వాటి వివరాలు: 24వ వార్డు కాలర్: విద్యార్థులపై బైండోవర్ కేసులు పెట్టడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. దానికి కలక్టర్ స్పందిస్తూ ఎస్పీతోమాట్లాడి పరిష్కారం చేస్తాను. రామబద్రపురం నుంచి ఒక వ్యక్తి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వారు కుటుంబ సభ్యుల్లో సగం ఓట్లును మాత్రమే వేయాలని కోరుతున్నారని తెలపగా...గ్రామస్థాయిలో బూత్ లెవెల్ అధికారితో మాట్లాడి ఓటర్లలో అవగాహన కల్గిస్తామని ఓటింగ్ శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. చెన్నై నుండి ఫోన్ కాల్: రాష్ట్రంలో 18 ఎన్నికల సందర్భంగా సెలవు ప్రకటించారు. కానీ మేం చెన్నైలో ఉన్నాం. మాకు సెలవు ఇవ్వటం లేదు. సమాయం చేయండి కోరాడు.

ఖచ్చితంగా ..మీ దరఖాస్తు మాకు పంపపండి..వెంటనే అధికారులకు సెలవు మంజూరు చేయమని ప్రతిపాదిస్తాం అన్నారు. ఇలా అనేకమంది స్పందించి కాల్ చేయటంతో సుమారు గంటపాటు వారి సమస్యలపై జిల్లా కలెక్టర్ సమాధానపర్చారు .

## ఇంటికో ఓటు వేయండి : లోక్‌సత్తా బాబ్జీ విజ్ఞప్తి



విజయనగరం : ఈ అసెంబ్లీ పరిధిలో ప్రతి కుటుంబంలో నుండి ఒక్క ఓటు''ఈల'' గుర్తుకు వేస్తే మా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అలా లోక్‌సత్తాను గెలిపించాలని విజయనగరం అసెంబ్లీ లోక్‌సత్తా అభ్యర్ధి భీశెట్టా బాబ్జీ విజ్ఞప్తిచేశారు.స్థానిక ధర్మపురి.. అయోధ్యా మైదానంలో బుధవారం పార్టీ ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఎవరు గెలిచిన..ఓడినా ప్రజల జీవితాల్లో మార్పు రావటం లేదనిలోక్‌సత్తా ప్రజాపోరాటాలతోనే ఎన్నోసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చిందని గుర్తుచేశారు.

అందుకే ప్రధాన రాజకీయ పార్టీలను నమ్మ వద్దని ఆయనఅన్నారు. ప్రజలకు అండగా లోక్‌సత్తా ఉంటుందనిఆయన మామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నారావు, నాగభూషణం, రాజారావు, శ్రీను,భాస్కర్, నాయుడు, రమేష్, మధు, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో టీడీపీ నాయకుని కార్లు దగ్ధం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక తెలుగుదేశం పార్టీనేత రాజాల చిట్టిబాబుకు చెందిన రెండు కార్లు దగ్ధమైన సంఘటన అన్నవరంలో సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం చిట్టిబాబు కొనుగోలు చేసిన కొత్త ఇన్నోవా కారు గ్రామశివారు స్నేహ రెసిడెన్సీ ప్రక్కన గల అతని సొంత స్థలంలో రాత్రి 11 గంటలకు నిలిపిఉంచాడు. అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో కారు వైరింగ్లో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ వలన మంటలు రేగాయి. దాంతో ఆ కారుతో పాటు ప్రక్కనే ఉన్న అతనిదే స్విఫ్ట్ డిజైర్ కారు కూడా పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ మురళీమోహన్ తెలిపారు. కాగా ఒక రాజకీయ పార్టీలో తిరుగుతున్న వ్యక్తి కార్లు ఎన్నికల వేళ ఒక్కసారిగా పూర్తిగా కాలిపోవడం షార్ట్ సర్క్యూట్ వలనా లేక గిట్టనివారు చేసిన పనా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు..

## శివసదన్ కాటేజీకిరూ.10లక్షల విరాళం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో దాతల విరాళాలతో నిర్మించనున్న శివసదన్ కాటేజీ నిర్మాణానికి కృష్ణా జిల్లా కానూరు గ్రామానికి చెందిన తోటకూర. పద్మజ రూ.10 లక్షల విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధరావుకు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఈవో ప్రత్యేకంగా అభినందించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్వో తులా.రాముడు, గంటా.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని ప్రధాన ఆలయ పునర్నిర్మాణ వార్షికోత్సవ పూజలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి ప్రధాన ఆలయ పునర్నిర్మాణం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఫాల్గుణ బహుళ సప్తమి కావున ఉదయం 9-45 ని.లకు శ్రీ స్వామివార్ని గణపతి పూజతో కార్యక్రమాలు మొదలుపెట్టారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మెన్ ఐవి.రోహిత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమలాపుంలో జనసేన కవాతు పోటెత్తిన జనం

### - భారీగా తరలి వచ్చిన అభిమానులు



అమలాపురం : అమలాపురం జనసేన పార్లమెంటు నియోజక వర్గ ఆధ్వర్యంలో బుధ వారం భారీ కవాతు నిర్వహించారు. ఈ కవాతు గడియారస్థంబం సెంటర్ నుండి ముమ్మిడివరం గెట్, ఎర్రవంతెన, నల్లవంతెన మీదుగా కిమ్స్ మార్గంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం వరకు సాగింది. అధిక సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాదయాత్రగా తరలి వెళ్ళారు.

ముందుగా అమలాపురం పార్లమెంట్ సభ్యర్థి డీఎంఆర్ శేఖర్, అసెంబ్లీ అభ్యర్థి శెట్టిబత్తుల రాజబాబు గడియారస్థంభం సెంటర్‌లో గల గణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని అంశాలన్ని ప్రజలుకు వివరిస్తూ గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్ధులు ఓటర్‌లను అభ్యర్ధించారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లా శ్రీధర్, సూదా చిన్నా, ఆర్‌డీఎస్ ప్రసాద్, ఇసుకపట్ల రవిబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దోపిడీ రాజన్న రాజ్యాన్నే మళ్లీ తీసుకువస్తారా?

### వైకాపా నాయకులను ప్రశ్నించిన అశోక్ గజపతి



విజయనగరం : లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్న రాజన్న రాజ్యం మళ్లీ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైకాపా నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి అశోక్ గజపతిరాజు ఎద్దేవా చేశారు. అదే రాజన్న రాజ్యంలో విజయనగరం నేత 10వేల దొంగపట్టాలు పంచి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22, 23 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు టీవీల్లోనే చూసే నేరాలు ఘోరాలను నిజ జీవితంలో చూపిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సొంత చిన్నాన్న హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం ఎందుకు చేసారని, కేసు విచారణ వివరాలను ఎన్నికల ముందు ప్రకటించవద్దని జగన్మోహన్‌రెడ్డి కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. 31 కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డికి అధికారం అప్పగిస్తే రాష్ట్రం అదోగతిపాలవుతుందన్నారు. రాజన్న రాజ్యంలో అవినీతి హెచ్చుమీరిందని, జిల్లాలో బొత్స వంటి నాయకులు కర్ఫ్యూ పెట్టి ప్రజలను వేధించారని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో హింస పెరుగుతుందన్నారు. మళ్లీ జిల్లాలో బొత్స కుటుంబ సభ్యుల ఆగడాలు మితిమీరిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ లాంటి నాయకులకు ఓటువేస్తే భావితరాల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గ శాసనసభ అభ్యర్ధి అదితి గజపతిరాజు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెదేపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎటువంటి భయం లేకుండా సుఖసంతోషాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, వాటిని చూసి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని అభ్యర్ధించారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, తన తండ్రి అశోక్ గజపతిరాజును ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, ఎస్ఎన్ఎం రాజు, కర్రోతు వెంకటనర్సింగరావు, గణపతినీడి శ్రీనివాసరావు, 22వ వార్డు కౌన్సిలర్ కరణం విజయలక్ష్మి, 23వ వార్డు కౌన్సిలర్ మేకా అనంతలక్ష్మి, పార్టీ నాయకులు మేకా కాశీవిశ్వేశ్వరుడు, కరణం సూర్యతేజ, గొండేల ప్రకాష్, చినబాబు (రమేష్), కంది మురళీనాయుడు, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, గేదెల ఆదిబాబు, గంటా పోలి నాయుడు, ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, ఎస్‌కెఎం భాషా, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్, జమ్ము రాజు, పాగిరి పైడిరాజు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వికాసం...బిజెపితో సాధ్యం

### ఎంపీ అభ్యర్థి పాకలపాటి సన్యాసిరాజు



విజయనగరం: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి పాకలపాటి సన్యాసిరాజు (మురళీ) బుధవారం నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ అభ్యర్థి పతివాడ రమణతో కలసి నియోజకవర్గంలోని జరజాపుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బజారు వీధి, మెయిన్ రోడ్డులో ఓటర్లను, వ్యాపారస్తులను, చిరువ్యాపారులను, డ్వాక్రా మహిళలను కలసి బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోను, ప్రధాని మోడీ అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మళ్లీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ప్రధాని మోడీ దేశ రక్షణకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రజల సమగ్ర అభివృద్ధికి ఎన్నికల మ్యానిఫెస్టోలో అనేక అంశాలను, సంక్షేమ పథకాలను పొందుపరచారని చెప్పారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, చిరు వ్యాపారుల అభివృద్ధికి బ్యాంకులు ద్వారా రుణసదుపాయం, పేద మధ్యతరగతి కుటుంబాలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఆసుపత్రి వైద్యఖర్చులు, మందులు ఉచితంగా అందించేందుకు ప్రధాని మోడీ నిర్ణయించారని చెప్పారు. అలాగే గర్భిణీలకు 9నెలలు పౌష్టికాహారం మొదలు ప్రసవించిన మొదలు హాస్పిటల్ చార్జీలు మందులు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం భరిస్తుందని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తెలిపారు. ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. రాష్ట్రంలో అధికారపక్షం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను కలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యుడు కె.దామోదర్, నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు బండారు మురళీకృష్ణారావు, డెంకాడ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యుడు నడిపేన నారాయణమూర్తి, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# తెలుగుదేశం విజయమే లక్ష్యంగా రావు మాధవరావు ప్రచారం



యు:కొత్తపల్లి: కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలో టీడీపీ విజయమే లక్ష్యంగా పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కి మద్దతుగా బుధవారం ప్రచారం చేపట్టారు ప్రచార కార్యక్రమంలో అభివృద్ధి లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి రావు మాధవ రావు అన్నారు. దీనిలో భాగంగా గా మండలంలో టిడిపి ప్రచార జోరు ఊపందుకుంది వాకతిప్ప గ్రామంలో వాడ వాడల తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగిస్తుందని ఆయన తెలిపారు వైసిపి నాయకులు చెప్పే మోసపూరితమైన వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ప్రచారంలో తెలిపారు టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు గుర్తించుకొని రానున్న ఎన్నికల్లో టీడీపీకే పట్టం కట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రావు అక్షయ్, ఎంపీటీసీ గుండా అప్పారావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బత్తిన శ్రీను, రాంజీ తొండంగి సురేష్,గింజాల శ్రీను కాకి గంగాధర్ తదిరులు ఈ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘన

## తెలుగు శక్తి సంఘం అధ్యక్షుడు బీ.వి.రాం




విశాఖపట్నం: దగ్గుబాటి పురందేశ్వరి, అవంతి శ్రీనివాసరావు లు ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని ఈ విషయమై ఢిల్లీ వెళ్లి చీఫ్ ఎలక్షన్ కమీషనర్ కి ఫిర్యాదు చేస్తామని తెలుగు శక్తి సంఘం అధ్యక్షుడు బీ.వి.రాం తెలిపారు.

బుదవారం భీమిలి నియోజకవర్గం తగరపువలసలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ దగ్గుబాటి పురంధేశ్వరి ఎయిర్ ఇండియా పదవికి రాజీనామా చేయకుండానే విశాఖపట్నం లోక్ సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారని, అదే విధంగా భీమిలి అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తాను చదువుకోలేదని నామినేషన్ లో రాసారని, ఈ విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా నామినేషన్లు అంగీకరించారని అన్నారు. వైసీపీ అభ్యర్థి జ్యూట్ మిల్ తెరిపిస్తానని అంటున్నారని 2009 నుంచి 14 వరకు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎందుకు తెరిపించచలేదని ప్రశించారు. అప్పుడు ఆయన చేసిన అభివృద్ధి మీద ఈ నెల 31 న తనతో చర్చకి సిద్ధమా అని సవాల్ విసిరారు. కేంద్రంలో మళ్ళీ బీజేపీ వస్తే మెడికల్ కాలేజి తెచ్చుకునేందుకు బీజేపీతో లాలూచీ పడి వైసీపీలో చేరారని అన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

## లక్ష రూపాయలకు పైగా ఆస్థి నష్టం



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం వేట్లపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి 11:30 గంటలకు పిల్లి సత్య నారాయణ అనే వ్యక్తి యొక్క పూరి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దగ్ధమైన ఇంట్లో పిల్లి సత్యనారాయణ మరియు వారి కుమారుడు వేంకటేశ్వరరావు నివాసం ఉంటున్నారు.ఈ ప్రమాదంలో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడి పూర్తిగా నష్టపోయారు.ముమ్మిడివరం ఫైర్ సిబ్బంది వచ్చినప్పటికే ఇళ్ళు పూర్తిగా దగ్ధమయింది.స్థానికులు ఎంత ప్రయత్నించినప్పటికి మంటలను అదుపు చేయలేకపోయారు. ఈ ప్రమాదంలో ఒక మోటార్ సైకిల్ ,కొంత నగదు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఆస్తి నష్టం లక్ష రుపాయల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. .షార్ట్ సర్క్యూట్ ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలియజేశారు. ఈవిషయమై ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# 50వ వార్డులో పల్లా ప్రచార జోరు



పెదగంట్యాడ : గాజువాక నియోజకవర్గ పరిధిలోని 50వ వార్డులో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాజీవ్ మార్గ్ రోడ్డులోని సత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అక్కడి నుంచి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి కాకతీయ ఐటీ రోడ్డు కూడలి నుంచి భానోజీతోట మీదుగా వాంబేకాలనీ చేరుకున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గని ప్రసంగించారు. వాంబేకాలనీ అధ్యక్షుడ రట్టి వాసు, జయమ్మ దంపతులను పార్టీలోకి ఆహ్వానించారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన నాటికి 50వ వార్డులో అనేక సమస్యలు ఉండేవని, ఆ సమస్యలను దఫదఫాలుగా పరిష్కరించానన్నారు. వాంబే కాలనీలో చిన్నగా ఉన్న ఇళ్లను పెంచుకునే విధంగా, గాజువాక హౌస్‌కమిటీ సమస్య పరిష్కరించానని, ప్రభుత్వ భూములను ఆక్రమించి నివాసం ఉండే వారికి కూడా పట్టాలు ఇప్పించానని గుర్తు చేశారు. ఇంకా మిగిలిన సమస్యలపై కూడా తనకు అవగాహన ఉందని, మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే స్థానిక నాయకులతో కలసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు అధ్యక్షుడు గంటా అబ్బాయి, బైపిల్లి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి టీడీపీలోకి చేరిక



యలమంచిలి రూరల్: యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో క్యాంపు కార్యాలయంలో రాంబిల్లి మండలం వై.లోవ, జెడ్.చింతువ పంచాయతీ, వెంకయ్యపాలెం నుండి వైసిపి నాయకులు బుధవారం టీడీపీలో చేరారు. వై.లోవ, బద్ది ఆనంద్, బద్ది సత్తిబాబు, పప్పల వెంకట్, బద్ది సూరిబాబు, జెడ్.చింతువ పంచాయతీ వెంకయ్యపాలెం, నూకరాజు, సిహెచ్.అమ్మోరయ్య, సిహెచ్.శ్రీను, బెండియ్య, కోదండ తదితరులు చేరారు. వీరిని టీడీపీ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ప్రగడ నాగేశ్వరరావు, సిహెచ్.కాశీరామ్, వివేక్, బంగారు చిట్టి, నాగరాజు, పెదకాలవల్లి ఎంపిటిసి ప్రసాద్, వై.లోవ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప



నర్సీపట్నం: నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప మంత్రి అయ్యన్నపాత్రుడు సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వేములపూడిలోని ముత్యాలపాప ఇంటికి వెళ్లి కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ముత్యాలపాప టీడీపీలో చేరారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక కలయిక అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని లత్సాపాత్రుడు, గోపాత్రుడు, యర్రాపాత్రుడు కుటుంబాలు ఒకే తాటిపైకి రావడం శుభపరిణామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు యర్రాపాత్రుడు, బోళెం ముత్యాలపాప, ముత్యాలపాప భర్త బోళెం వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబ సంక్షేమమే జగన్ లక్ష్యం



గొలుగొండ: ప్రతీ కుటుంబ సంక్షేమమే జగన్ ముఖ్య లక్ష్యమని వైసిపి నర్సీపట్నం అభ్యర్థి పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మండలంలో బుధవారం పాత మల్లంపేట, గొలుగొండ, కొత్త మల్లంపేట, అమ్మపేట పంచాయతీల్లో గణేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు తాయిలాలుగా చంద్రబాబు పసుపు కుంకుమ, నిరుద్యోగభృతి పేరిట ప్రజలకు ఎరవేస్తున్నారన్నారు.

ఎటువంటి ప్రలోభాలకు లంగి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టవద్దని, నవరత్నాలతో రాష్ట్రాన్ని సుభిక్షం చేసే వైసిపికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపురెడ్డి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణ, నాయుడు, పోలిరెడ్డి రాజబాబు, ఎంపిటిసి గండెం ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# ఉత్పత్తి పైనే కాకుండా ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి



పెదగంట్యాడ : ఉక్కు యాజమాన్యం ఉత్పత్తిపైనే కాకుండా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్టీల్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ అన్నారు. ఉక్కు ఎల్ఎమ్ఎమ్ పార్కులో బుధవారం స్టీల్ ఎఐటియుసి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ ఉక్కు యాజమాన్యం సంస్థ ఉత్పత్తిపైనే దృష్టి సారిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేస్తున్నదని అన్నారు. ఉక్కు కర్మాగారంలో ఉద్యోగుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం తక్షణమే చొరవ చూపాలన్నారు. విశాఖ స్టీల్ జనరల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కరువయ్యాయని, ఉద్యోగుల ఆరోగ్యం దృష్ట్యా మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉక్కులో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్యోగుల భద్రత పట్ల ఉక్కు యాజమాన్యం ఎలాంటి చొరవ చూపడం లేదని, సరైన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని తద్వారా ఉద్యోగుల ప్రణాలకు ముప్పు ఏర్పడిందన్నారు. పలు ప్రమాదాలలో ఉద్యోగులు మృత్యువాత పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఉక్కులోని అన్ని విభాగాలలో మ్యాన్‌పవర్ సమస్య తీవ్రంగా వుందని, మ్యాన్‌పవర్ భర్తీ చేసేందుకు నూతన నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఉక్కులోని అన్ని విభాగాలలో మెరుగైన ఇన్సెంటివ్ స్కీంలు అమలు చేయాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. స్టీల్ ఏఐటియుసి అధ్యక్షులు జి బోసుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మసేన్‌రావు, జి సోమన్న, కెఎస్ఎన్‌రావు, జె రామకృష్ణ, మిశ్రా, బి అప్పారావు, కె రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలా అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## ఎన్నికల ప్రచార సభలో మంత్రి అయ్యన్న




నర్సీపట్నం: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించాలని టిడిపి నర్సీపట్నం అభ్యర్థి, మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం మున్సిపాలిటీని వంశీ స్కూల్ నుండి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అక్కడ నుంచి రామారావుపేట మీదుగా డాన్‌బాస్కో స్కూల్, దుర్గమ్మ గుడి, బంగార్రాజు థియేటర్ వరకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అందించడంలో చంద్రబాబు నాయుడు ఎక్కడా రాజీ పడలేదన్నారు. ప్రజలంతా టీడీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు అయ్యన్న సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, కౌన్సిలర్లు ఆడారి రమణమ్మ, నాయకులు మళ్ల గణేష్, గోవింద్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియా ప్రజాబంధు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న: ఎన్నేటి రాము



ములగాడ: పశ్చిమలో ఇండియా ప్రజాబంధు పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడైన ఎన్నేటి రాము పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులైన అద్దంకి రంజిత్ ఓఫీర్ తెలిపారు ఈ విషయమై అభ్యర్థి అయినటువంటి రాము 48 వ వార్డు అంబేద్కర్ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మన సమాజంలో జరుగుతున్న కులాల మతాల రాజకీయాలకు దూరంగా ఉంటూ అన్ని మతాలను కలుపుకొని దృక్పథంతో ఇండియా ప్రజాబంధు పార్టీ లో చేరానని పార్టీ విధి విధానాలు నచ్చి ముఖ్యంగా ప్రజలకు సేవలు అందించాలని మంచి ఉద్దేశ్యంతో ఈ పార్టీ అభ్యర్థిగా బోర గుర్తుపై పోటీ చేయుచున్న ని కావున ఈ ప్రాంత ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు ముద్రను బోర గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన కోరారు కార్యక్రమంలో ఇండియా ప్రజాబంధు పార్టీ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ ప్రచార కార్యదర్శి వేల్పుల సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు టెక్కలి ఈశ్వరరావు విశాఖపట్నం అధ్యక్షులు రాయి సాల్మాన్ ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యదర్శి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ జనసేన కవాతు



అమలాపురం: పట్టణ పురవీధుల గుండా జనసేన పార్టీ పార్లమెంటు అభ్యర్థులు డిఎంఆర్ శేఖర్ , అసెంబ్లీ అభ్యర్థి ఎస్.రాజబాబులు కవాతు నిర్వ హించారు. ముందుగా స్థానిక గడియార స్థంభం సెంటర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంపి అభ్యర్థి డిఎంఆర్ శేఖర్ పూలమాలలు వేసి ప్రారంభంచారు. మెయిన్ రోడ్డులోని మసీదువద్ద ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఎంఆర్ శేఖర్ ప్రారంభించారు. అలాగే ముమ్మిడివరం గేటు గోల్డ్ మార్కెట్ ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పట్టణం పురవీదుల గుండా సాగిన జనసైనికుల కవాతును చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జనసైనికులు అవినీతిని ఓడించడం- న్యాయాన్ని గెలిపించడం అంటూ నినాదాలు చేస్తూ .. పవన్ ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యమని జనసైనికులు నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, సూదా చిన్న, ఆర్‌డిఎస్ ప్రసాద్, ఇసుకపట్ల రఘుబాబుతోపాటు అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం, ఉప్పగుప్తం, అల్లవరం మండలాలనుండి వేలాది మంది జనసైనికులు,నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి అభినందనలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రచారం



అమలాపురం: స్థానిక బుద్ధ విహార్ వద్ద జరిగిన రాహుల్ గాంధీ అభినందన సభలో అమలాపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎంపి అభ్యర్థి జంగా గౌతమ్ పాల్గొన్నారు. పేదలకు కనీస ఆదాయ పథకం ప్రవేశపెట్టినందుకు రాహుల్ గాంధీకి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బుద్ధ విహార్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రామానికి, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ హస్తం గుర్తు వేసి ప్రత్యేక హెూదా సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిని అయితాబత్తుల సుభాషి, కాంగ్రెస్ నాయకులు కల్వకొలను తాతాజీ, కొత్తూరి శ్రీను, కుడుపూడి శ్రీను, ములపర్తి మోహనరావు (పిగ.న్నవరం), కాశి లక్ష్మణరావు(రాజోలు), ముషిణి రామకృష్ణ( కొత్తపేట) లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేను గెలిస్తే ఉత్తరం నెంబర్ వన్

- టీడీపీ భారీ మెజార్టీతో గెలిచి తీరుతుంది
- భీమిలివలెనే ఉత్తరం అభివృద్ధి చేస్తా
- అర్హులైన వారందరికీ ఇళ్ల కేటాయింపు
- మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ



తాటిచెట్ల పాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గనీ దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 33వ వార్డు తాటిచెట్ల పాలెంలో నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. ఉత్తర నియోజకవర్గంలో టిడిపి భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 115 సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. 200 రూపాయల పెన్షన్‌ని 2,000 రూపాయిలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. మహిళలకు పసుపు కుంకుమ ద్వారా 10 వేల రూపాయలు ఇచ్చి ఆడపడుచులకు ఆర్థికంగా సాయం చేశారని, తెలిపారు. చంద్రబాబు పథకాలనే దేశంలోని అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని అన్నారు. లోటు బడ్జెట్‌లో కూడా ఇటువంటి పథకాలను అమలు చేయడం చంద్రబాబు లాంటి అనుభవజ్ఞుడుకే సాధ్యమని అన్నారు.

భీమిలి ప్రాంతాన్ని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన విధంగానే ఉత్తర నియోజకవర్గం కూడా అభివృద్ధి చేస్తానని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లను కేటాయిస్తామన్నారు. రానున్నది చంద్రబాబు ప్రభుత్వమేనని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థిని ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా 33 వ వార్డ్ లోని శ్రీ లక్ష్మీ నారాయణ జాడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైసీపీకి , బిజెపి ,కాంగ్రెస్ లకు చెందిన నేతలు ,కార్యకర్తలు మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు .వారికి మంత్రి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. .

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత భరణి కాన రామారావు , పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, సంఘం అధ్యక్షుడు ఈ సీతారాములు, కమిటీ చైర్మన్ జక్కంపూడి సత్తిబాబు ,కమిటీ అధ్యక్షుడు పోతల కన్నప్పుడు కమిటీ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ , వార్డు ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు , పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## రాజన్నరాజ్యం జగనన్నతోనే సాధ్యం

### వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు



కంచరపాలెం : రాజన్న రాజ్యం వైసీపీ నేత జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాష్ట్రంలో బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే .కె రాజు పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 39వ వార్డు మాధవధార పరిసర ప్రాంతాలల్లో బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గతంలో తన నియోజకవర్గానికి చేసిన సేవలను భవిష్యత్తులో అభివృద్ధి ఆకాంక్షించే తనకు పార్లమెంట్ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. గత అయిదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగక పోయినప్పటికీ కేవలం 10,000 రూపాయలు పసుపు కుంకుమ ప్రకటించి ఆడ పడుచుల ఓట్లు దండుకోవాలని చూస్తూ, ఫీజు రియంబర్స్మెంట్ కూడా విద్యార్థులకు అందక పోవడం దురదృష్టమని అన్నారు. రానున్న కాలంలో జగనన్న ప్రకటించిన నవరత్నాలు ప్రతి ఇంటికి పురోభివృద్ధి కోసమేనని అన్నారు. కులాలకు మతాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి అట్టడుగు వర్గాల బీసీ లకు న్యాయం చేయడం అనే ఉద్దేశంతోటే అత్యధిక శాతం సీట్లు కేటాయించారని అన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉన్నాయని అన్నారు. రాజన్న రాజ్యం కావాలంటే జగన్ తప్పకుండా ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ సహకరించి ఒక్క సారి అవకాశం ఇవ్వాలని ఈసందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో సనపల చంద్ర మౌళి, మాజీ శాసనసభ్యుడు తైనాల విజయకుమార్, పార్లమెంట్ పరిశీలకులు కె సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్, వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత , మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్ పెద్ద ఎత్తున వైసిపి అభిమానులు పాల్గున్నారు.

## అప్పగించిన పదవీ బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వహిస్తా

### తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా కాశీ విశ్వనాథం



విశాఖపట్నం సిటీ: తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా టిడిపి సీనియర్ నేత బొడ్డేటి కాశీ విశ్వనాథం నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పదవి ద్వారా కాశీ విశ్వనాథం మీడియా వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు. పార్టీకి ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనను పార్టీ అధిష్టానం పదవిలో నియమించింది. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు కాశీ విశ్వనాథంకు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ నగర నూతన అధ్యక్షునిగా నియమితులైన డాక్టర్ ఎస్ ఏ రహమాన్ కాశీ విశ్వనాథంను అభినందించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వ నాథం మాట్లాడుతూ తనకు ఈ పదవి కేటాయించిన పార్టీ అధిష్టా నానికి, మంత్రి గంటా శ్రీనివాసరావుకు, విశాఖ నగర అధ్యక్షుడు డాక్టర్ ఎస్. ఏ. రెహమాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగిం చిన పదవీ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు.



విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నివర్గాల వారి మనసుల్ని గెలుస్తున్నారు. బుధవారం ఉదయం బీచ్ రోడ్‌లో నడుస్తూ అందరిని ఆత్మీయంగా పలకరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వాకింగ్ చేసేందుకు వచ్చిన చిన్నా, పెద్దా అందరిని కలిశారు. రిటైర్డ్ ఉద్యోగులు, యువతులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. శ్రీభరత్‌ను కలిసేందుకు, సెల్ఫీలు దిగేందుకు ప్రజలు పోటీ పడ్డారు.

## పశ్చిమలో మళ్లకు ఎదురు దెబ్బ?



విశాఖపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మళ్ళ విజయ్ ప్రసాద్‌కు ఎదురు దెబ్బ తగిలింది వివరాల్లో కెళ్తే.. నామినేషన్ దాఖలు చేసి గత మూడు రోజుల నుంచి పశ్చిమలో తన ప్రచారాన్ని ఉధృతం చేసి చురుకుగా పాల్గొంటున్న సమయంలో మళ్ల విజయ ప్రసాద్‌పై గతంలో జార్ఖండ్ రాష్ట్రంలో వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ సంస్థలో పలు మోసాలపై కేసులు నమోదైనట్లు తన పొందుపరిచిన ఆఫీడివిట్‌లో పొందుపరచలేదని దీనిపై ఎన్నికల సంఘ అధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని దీనికి గురువారం ఉదయం 11 గంటల లోపు వరకు గడువుగా ఎన్నికల అధికారులు నిర్ణయించినట్లు సమాచారం దీనిపై మళ్ళ విజయప్రసాద్ ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి..?

### పశ్చిమ అసెంబ్లీ ఎన్నికల అబ్జర్వర్‌గా

## పి.జి. పటేల్ నియామకం

విశాఖ సిటీ : విశాఖ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు జనరల్ అబ్జర్వర్‌గా పి.జి. పటేల్ (ఐఎఎస్)ను నియమిస్తూ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నేతలు, ఏజెంట్లు ఎవరైనా ఫిర్యాదు చేయదలచుకుంటే స్టీల్‌ప్లాంట్ హిల్‌టాప్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు సంప్రదించవచ్చునని ఓ ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9978407522 నెంబర్‌ను సంప్రదించవలసినదిగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## టీడీపీ అభిమానులు నాకుటుంబ సభ్యులు

### ఉత్తరం ఆత్మీయత మరువలేనిది .. గంటా తనయుడు రవితేజ



కంచరపాలెం : టీడీపీ అభిమానులు, కార్యకర్తలే నాకుటుంబ సభ్యులని ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా తనయుడు రవితేజ అన్నారు . ఈమేరకు 40 వ వార్డు మాజీ కార్పొరేటర్ పాలమర శెట్టి నర్సకుమారి శ్రీను అధ్వర్యంలో జీవీఎంసీ 40వ వార్డు పరిధి గ్రీన్ గార్డెన్స్ వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించిన టీడీపీ అభిమానుల అత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లడుతూ ఉత్తర నియోజక వర్గం ఆత్మీయత మరువలేనిదన్నారు . ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రం అబివృద్ధి దశలో ఉందని ఇంటువంటి సమయంలో వైసీపీ అదికారంలోకి వస్తే రాష్ట్రం పూర్తి స్థాయిలో వెనుక బడుతుందని ప్రస్తుతం రాష్ట్రానికి సమర్థవంతమైన పాలన అందించే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే వుందన్నారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును విశాఖ ఎంపి అభ్యర్థి భరత్ , ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకి ఓటు వెయ్యాలని ఈసందర్భంగా ఆయన కోరారు .కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్యాల నాయుడు , టీడీపీ అర్బన్ జిల్లా చేనేత విబాగం ఉపాధ్యక్షుడు శ్రీను, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు .




## రాజన్న రాజ్యం రావడం ఖాయం

### భీమిలి డివిజన్ 8, 19 వార్డులలో వై.కా.పా.ప్రచారం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) ప్రచారంలో భాగంగా భీమిలి డివిజన్ 19వ వార్డు, 8వ వార్డు , నేరెళ్ళవలస కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొన్ని రోజుల్లో రాజన్నరాజ్యం రాబోతోందని, ప్రతి కార్యకర్త కూడా సైనికుడిలాగా పని చేయాలని, ప్రతి పేదవానికి సంక్షేమ కార్య క్రమం ద్వారా న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై వోట్ వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పై కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు మైలపల్లి లక్ష్మణ రావు, ఎల్లాజీ , కరుణాకర్ రెడ్డి, నర్సింగరావు, అప్పికొండ అప్పలనాయుడు, జీరు వెంకట రెడ్డి , చిల్ల భాస్కర్ రెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్, మహిళా నాయకులూ జీరు సుజాత, నమో నారాయణమ్మ, తమ్మిన. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 'సుప్రీం'ను ఆశ్రయించిన ధోనీ

దిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రియల్‌ఎస్టేట్ సంస్థ ఆమ్రపాలి గ్రూప్‌నకు ధోనీ గతంలో ప్రచారకర్తగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇందుకు గానూ ఆమ్రపాలి గ్రూప్ తనకు రూ. 40కోట్లు ఇవ్వాలని, బకాయిలు చెల్లించాల్సిందిగా ఆ సంస్థను ఆదేశించాలని కోరుతూ ధోనీ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి గ్రూప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా 2009లో ధోనీ ఆ సంస్థతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అయితే కొనుగోలుదారులను మోసం చేసిన కేసులో ఆమ్రపాలి గ్రూప్‌పై కేసులు నమోదయ్యాయి.

దీంతో మోసపూరిత కంపెనీకి ప్రచారం చేస్తున్నారంటూ ధోనీపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ధోనీ ఆమ్రపాలితో తన ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అయితే బ్రాండ్ అంబాసిడర్‌గా తన సేవలను వాడుకుని తనకు డబ్బు చెల్లించలేదంటూ ధోనీ పిటిషన్‌లో పేర్కొన్నారు. అసలు, వడ్డీ కలిపి ఆమ్రపాలి గ్రూప్ తనకు ఇంకా రూ. 38.95కోట్లు బకాయిలు చెల్లించాలని తెలిపారు. బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కొనుగోలుదారులను మోసం చేసిన కేసులో ఆమ్రపాలి గ్రూప్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com